
శనివారం 29 ఆగస్టు 2026

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



రాఖీ పౌర్ణమి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పలువురు మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రికి రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## పనితీరుకు ప్రామాణికం.. విజన్ ప్లాన్



- ప్రజా ప్రతినిధులు నిరంతరం సమీక్షించాలి
- ప్రజల భాగస్వామ్యంతోనే మెరుగైన ఫలితాలు
- అన్ని స్థాయిల్లోనూ పొలిటికల్ గవర్నెన్స్ ఉండాల్సిందే
- నియోజకవర్గ విజన్ ప్లాన్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు
- నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లపై సీఎం సమీక్ష
- ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్

2

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచేందుకు, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పేదరిక నిర్మూలన, ప్రజా సమస్యల త్వరిత పరిష్కారం, సుపరిపాలనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సీఎం సమీక్షించారు.



## రూ.100 కోట్లతో 'రాడిసన్'

- అంతర్జాతీయ ప్రమాణాలతో ఫైవ్ స్టార్ హోటల్
- రవిశంకర్ గ్రూప్, రవిప్రియ హాస్పిటాలిటీస్ ఎల్ఎల్‌పీ సంయుక్త భాగస్వామ్యం
- స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు
- రాడిసన్ 5 స్టార్ హోటల్‌కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన

5

### స్థానిక ఎన్నికలు జరగడం

## గొడ్డలిపార్టీకి ఇష్టం లేదు..



- ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం చంద్రబాబు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వివిధ కార్యక్రమాలకు హాజరు
- శిక్షణా తరగతుల ట్రైనర్స్‌తో పార్టీ అధినేత భేటీ
- ట్రైనర్స్‌కు ప్రశంసా పత్రాలు అందచేత..
- యూనిట్ ఇంఛార్జ్‌లతో కాఫీ కబుర్లు సమావేశంలో మాటా మంతీ

3



## ఉత్తరాంధ్రకు గోదావరి సింగారం

- వచ్చే నెల 2న పోలవరం ఎడమ కాలువ ప్రారంభం
- ఉత్తరాంధ్రకు చేరుకోనున్న గోదావరి జలాలు
- పాయకరావుపేటలో 'జలహారతి' ఇవ్వనున్న సీఎం చంద్రబాబు
- పీఎల్ పురంలో ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు అనిత, రవీంద్ర


12

### డేట్ టైమ్ ప్లేస్ ఫిక్స్ చెయ్ జగన్..

## చర్చకు మళ్లీ సవాల్ చేస్తున్నా!

- ఏపీపీఎస్సీకి - డీఎస్సీకి తేడా తెలియని అజ్ఞాని జగన్
- 2024 ఎన్నికల కంటే 2శాతం అదనపు ఓట్లతో స్థానిక ఎన్నికల్లో గెలుస్తాం
- వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది బాబే, త్వరలో ప్రారంభించేదీ ఆయనే
- ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమన్వయ సమావేశంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్

6



జగన్‌కు పదోసారి సవాల్ చేస్తున్నా. టైమ్ డేట్ ఫిక్స్ చెయ్, పులివెందులకి అయినా, తాడేపల్లికి కొంపకు అయినా వస్తా, చర్చకు మీరు సిద్ధమా? డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియని వారు నాకు నీతులు చెబుతారా? అని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశం శుక్రవారం ఒంగోలులో జరిగింది. ఈ సమావేశంలో నారా లోకేష్ మాట్లాడారు.

## వెల్లువెత్తిన అభిమానం



మంత్రి నారా లోకేష్ రాక సందర్భంగా ఒంగోలులో మాస్ జాతర నెలకొంది. యువనేతను చూసేందుకు రోడ్ల వెంట బారులు తీరిన జనం, డీజే మోతలు, గజమాలలతో స్వాగతం, సైకిల్‌తో అలంకరించిన హోర్డింగులు, గుమ్మడికాయలతో దిష్టి తీసిన మహిళలు.. మొత్తంగా నగరమంతా పసుపురంగులో మునిగిపోయింది. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ పర్యటనలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

## మహనీయుల సేవలు భావితరాలకు తెలియాలి

ఒంగోలులో 20మంది విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి లోకేష్

ప్రకాశం సంస్కృతి, పశుసంపదకు ఒంగోలు గిత్త ప్రతీక అని వ్యాఖ్య

7

### వెలిగొండ నిర్వాసితులకు అదనంగా

## రూ.169 కోట్ల ఎక్స్‌గ్రేషియా

- కటాఫ్ డేట్ తర్వాత 18 ఏళ్లు నిండిన యువతకూ చెల్లింపులు
- చివరి నిర్వాసితుడికీ న్యాయం జరిగే వరకు పునరావాస ప్రక్రియ కొనసాగిస్తాం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



13

## కరవు నుంచి సస్యశ్యామలానికి..

నాలుగు జిల్లాలకు జలసిరుల వరం

వెలిగొండతో ఆర్థిక పరివర్తన ఖాయం

11



కౌంట్ డౌన్ 3

# పనితీరుకు ప్రామాణికం.. విజన్ ప్లాన్

- ప్రజా ప్రతినిధులు నిరంతరం సమీక్షించాలి
- ప్రజల భాగస్వామ్యంతోనే మెరుగైన ఫలితాలు
- అన్ని స్థాయిల్లోనూ పొలిటికల్ గవర్నెన్స్ ఉండాల్సిందే
- నియోజకవర్గ విజన్ ప్లాన్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు
- నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లపై సీఎం సమీక్ష
- ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచేందుకు, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పేదరిక నిర్మూలన, ప్రజా సమస్యల త్వరిత పరిష్కారం, సుపరిపాలనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సీఎం సమీక్షించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్సులో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్టనర్స్‌తో సీఎం మాట్లాడారు. నియోజక వర్గాలవారీగా విజన్ ప్లాన్ రూపొందించుకుని పని చేయడం దేశంలోనే ప్రథమంగా ఏపీలోనే అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. దీనికి జాతీయస్థాయిలో మంచి పేరు వచ్చిందని చెప్పారు. ఈ క్రమంలో నియోజకవర్గాల విజన్‌ను సమర్ధవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలులో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలది కీలక పాత్ర అన్నారు. రూపొందించుకున్న కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లకు అనుగుణంగా ఆయా రంగాల్లో వృద్ధి నమోదు చేసేలా పని చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల విజన్ ప్లానులో యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్టనర్లు, స్వర్ణ కార్యాలయాల సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని... ఆ మేరకు వీళ్లంతా వినూత్నంగా ఆలోచించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడం... ఆయా నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేయడంవంటి అంశాలపై ఫోకస్ పెట్టాలని సూచించారు. స్థానికంగా ఉండే వనరుల లభ్యతను ఆధారంగా చేసుకుని ఆయా నియోజకవర్గాల అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని నియోజకవర్గాల విజన్‌ను అందించామని, ఆయా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా విజన్‌ను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వివిధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు డేటా లేక్ సిద్ధం చేశామని... అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషించుకోవడంతోపాటు.. పూర్తిస్థాయిలో టెక్నాలజీని వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. నియోజకవర్గాల యాక్షన్ ప్లాన్ అమలుపై ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు సమీక్షలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో సమీక్షలు మొక్కుబడిగా కాకుండా, ప్రజలకు పూర్తిగా జవాబుదారీగా ఉండేలా నిర్వహించాలని సూచించారు. లబ్ధిదారులకు కేవలం నగదు సాయం అందించడమే కాకుండా, వారిని ఆర్థికంగా నిలబెట్టి సాధికారతవైపు నడిపించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున అభివృద్ధి-సంక్షేమం చేపడుతోందని.. వాటిని ప్రజలకు వివరించే బాధ్యతను ప్రజా ప్రతినిధులే తీసుకోవాలని అన్నారు. పీ4 ప్రాజెక్టు ద్వారా పేదలకు అవసరమైన చేయూత అందిస్తున్నట్టు చెప్పారు. పేదరిక నిర్మూలనకు పారిశ్రామికవేత్తలను సైతం ప్రోత్సహిస్తూ, సమాజంలోని ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటామనే నమ్మకాన్ని కలిగించాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గాల్లోనూ తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. అలాగే అనుమతులు పొందుతున్న పరిశ్రమలు ఆయా జిల్లాల్లో, నియోజకవర్గాల్లో గ్రౌండ్ అయ్యే విధంగా ప్రజా ప్రతినిధులు, క్షేత్రస్థాయి అధికారులు.. సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగుల సామర్థ్యం పెరిగేలా ఇప్పటికే 1.5 కోట్ల ఆన్‌లైన్ కోర్సులు కూడా పూర్తి చేసుకున్నారని సీఎం తెలిపారు. నియోజకవర్గాల విజన్ ప్లాన్ యూనిట్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చిందని సీఎం అన్నారు.

## వినూత్నంగా ఆలోచించాలి... మెరుగైన సేవలు అందించాలి

ప్రస్తుత పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య, వైద్యం భారంగా మారుతున్నాయని, ఈ ఇబ్బందుల నుంచి వారిని గట్టెక్కించేందుకే సంజీవని, తల్లికి వందనం వంటి వినూత్న పథకాలను తెచ్చామని సీఎం వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, నైపుణ్యాలు పెంచడంవల్ల అదనంగా లక్షమంది విద్యార్థులు చేరారని, ఇది వారి కుటుంబాలపై విద్యా భారాన్ని తగ్గించిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు, ప్రజా ప్రతినిధులు సాంప్రదాయ ధోరణి వీడి వినూత్నంగా ఆలోచించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా విజన్ ప్లాన్‌ను వర్తింపజేస్తూ సమస్యలకు తగిన పరిష్కారాలు చూపాలని కోరారు. పరిపాలనలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం అత్యంత కీలకమని, అన్ని స్థాయిల్లో పొలిటికల్ గవర్నెన్స్ సమర్ధవంతంగా అమలు కావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయాల్లోనూ, అభివృద్ధి కార్యక్రమాల్లోనూ ప్రజలను భాగస్వాములను చేసినప్పుడే అద్భుత ఫలితాలు వస్తాయని సీఎం అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల కలల సాకారంగా చేపట్టిన భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి ప్రజలనుంచి విశేష స్పందన వచ్చిందని గుర్తుచేశారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు పేరుతో కార్యక్రమం నిర్వహిస్తే.. ప్రజలే స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ప్రచారం చేపట్టారని గుర్తు చేశారు. అదేవిధంగా యువతకు, నిరుద్యోగులకు మేలు చేసేలా చేపట్టిన మెగా డీఎస్సీ ప్రక్రియకు అనేక అడ్డంకులు కల్పించే ప్రయత్నం జరిగినా సమర్ధవంతంగా నిర్వహించి రిక్రూట్మెంట్ పూర్తి చేశామన్నారు. పారదర్శకంగా చేపట్టిన మెగా డీఎస్సీపై విమర్శలు చేస్తుంటే టీచర్లే స్వయంగా ఉద్యమించిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలను మెప్పించగలిగితే... ప్రజల నుంచి సహకారం కూడా అదే స్థాయిలో ఉంటుందని సీఎం చెప్పారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక, ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఏపీఎస్ డిపీఎస్ ఈడీ వీఆర్ అలపర్తి సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.













రాఖీ పౌర్ణమి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పలువురు మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రికి రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వారికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.సీఎంను కలిసినవారిలో మంత్రి సవిత, మాజీమంత్రి పీతల సుజాత, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆచంట సునీత తదితరులున్నారు.

చైతన్యరథం

# స్థానిక ఎన్నికలు జరగడం గొడ్డలిపార్టీకి ఇష్టం లేదు..



**ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం చంద్రబాబు**

**టీడీపీ కేంద్ర కార్యాలయంలో వివిధ కార్యక్రమాలకు హాజరు**

**శిక్షణా తరగతుల ట్రైనర్స్‌తో పార్టీ అధినేత భేటీ**

**ట్రైనర్స్‌కు ప్రశంసా పత్రాలు అందచేత..**

**యూనిట్ ఇంఛార్జ్‌లతో కాఫీ కబుర్లు సమావేశంలో మాటా మంతీ**

మంగళగిరి (చైతన్య రథం): స్థానిక ఎన్నికలు జరగడం గొడ్డలిపార్టీ నాయకుడికి ఇష్టం లేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈ మేరకు మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో సీఎం చంద్రబాబు చిట్‌చాట్‌గా మాట్లాడారు. స్థానిక ఎన్నికలను అడ్డుకునేందుకు వైకాపా అధినేత జగన్ యత్నిస్తున్నట్టు విమర్శించారు. ఎన్నికలు వాయిదా పడితే.. ఆ పార్టీకి లాభం అనుకోవడం దింపుడుకళ్లెం ఆశలేనని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికలు ప్రత్యక్ష పద్ధతిలో జరిగితేనే రాజకీయ స్థిరత్వం ఉంటుందన్నారు. ఏ ఎన్నికల్లోనైనా బీసీలకు ఎక్కువ సీట్లు ఇచ్చేది తెదేపానేని పేర్కొన్నారు. బీసీలకు 34శాతం సీట్లు అనేది చట్టపరమైన రక్షణ మాత్రమేనని సీఎం పేర్కొన్నారు. గతఎన్నికల్లో 34 శాతంకంటే ఎక్కువ సీట్లే బీసీలకు ఇచ్చినట్లు తెలిపారు. టీడీపీ శిక్షణ కార్యక్రమాలపై మాట్లాడుతూ.. "టీడీపీ శ్రేణులకు శిక్షణ ఇవ్వడమనేది చాలా మంచి కార్యక్రమం. పార్టీ విలువలు, సిద్ధాంతాలను కొత్త నాయకత్వానికి అందించాలి. కేడర్‌కు శిక్షణ ఇవ్వడం ద్వారా పార్టీ సిద్ధాంతాలు నేటి తరానికి తెలుస్తున్నాయి... క్షేత్రస్థాయికి వెళ్తున్నాయి. క్షేత్రస్థాయి అనుభవం ఉన్న వారు... పార్టీ భావజాలం తెలిసిన వారితో శిక్షణ ఇప్పిస్తున్నాం. సమకాలీన అంశాలపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేయాలి. ఎప్పటికప్పుడు ప్రజలతో.. వివిధ వర్గాల వారితో ఇంటరాక్ట్ అవ్వాలి. సొంతగా పేపర్, ఛానల్ పెట్టుకున్న పార్టీ మన రాష్ట్రంలో తప్ప దేశంలో ఎక్కడా లేవు. మీడియాను అడ్డంపెట్టుకుని గొడ్డలి పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని పార్టీ కార్యకర్తలే తిప్పికొట్టాలి. వాస్తవాలను ప్రజలకు వివరించే విషయంలో నేతలు, కేడర్ చొరవ చూపాలి. రాజకీయాన్ని అడ్డం పెట్టుకుని పారిశ్రామికవేత్తలను బెదిరించి సొంత కంపెనీలో పెట్టుబడులు పెట్టించారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడి వల్ల అధికారులు... పారిశ్రామికవేత్తలు జైళ్లకు వెళ్లారు. దేశ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడి వల్లా అధికారులు, పారిశ్రామికవేత్తలు జైలు పాలైన సంఘటనల్లేవు. నేరాలు చేయిస్తారు. వారితో మరిన్ని నేరాలు చేయించి క్రిమినల్స్‌గా మారుస్తారు. వాళ్లు చేయించిన నేరాలు మెడకు చుట్టుకుంటాయనుకున్నప్పుడు అంతం చేస్తారు. ఇది గొడ్డలి పార్టీ విధానం. ఇలాంటి వారి వ్యక్తిత్వాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎప్పటికప్పుడు చైతన్యం చేయాలి" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ముందుకెళున్నామంటే అందుకు తమ కేడరే కారణమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయ దుందుభి మోగించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి బూత్, ప్రతి యూనిట్, ప్రతి క్లస్టర్ పరిధిలో పార్టీని బలోపేతం చేయాలని, టీడీపీ, జనసేన, బీజేపీల నేతలు, కార్యకర్తలు రాష్ట్రస్థాయి మొదలుకుని క్షేత్రస్థాయి వరకు ఐక్యంగా ఉండాలి. కూటమి అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధించగలదని అన్నారు. ప్రజలతో మంచిగా ఉంటే డబ్బుతో సంబంధం లేకుండా గెలుస్తారు. ప్రజలతో సఖ్యత లేని వారు ఎంత ఖర్చు చేసినా గెలవలేరు. గత ప్రభుత్వం మద్యపాన నిషేధం, సీపీఎస్, జాబ్ కేలండర్...ఇలా అన్నింటిలోనూ మోసం చేసింది. 2019-24 మధ్య కాలంలో విద్యుత్ ఛార్జీలను 9సార్లు పెంచారు. కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ ఒక్క టీడీపీనే అంటూ.. పదవులు తీసుకుని పని చేయని వారి స్థానంలో వేరే వారిని నియమిస్తామని హెచ్చరించారు. యువత ఆలోచనలను నిరంతరం గమనిస్తూ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.







































ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు. శుక్రవారం ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును సతీసమేతంగా కలిశారు. ఈ సందర్భంగా నాగబాబును సత్కరించి సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో మారిషస్ పబ్లిక్ సర్వీస్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రీఫార్మ్స్ శాఖ మంత్రి లచ్మణా (రాజ్) పెంటియా మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఇటీవల మారిషస్ కేబినెట్ మంత్రిగా లచ్మణా (రాజ్) పెంటియా బాధ్యతలు చేపట్టారు. భేటీ సందర్భంగా ద్వైపాక్షిక అంశాలతోపాటు పరిపాలనా సంస్కరణల అంశాలపై చర్చించారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో చెన్నైలోని శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్ డాక్టర్ గణేశనాథన్ గైథీశ్వరన్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. దక్షిణ భారత రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాల్లో శ్రీలంక ద్వైపాక్షిక సంబంధాలను డాక్టర్ గణేశనాధన్ పర్యవేక్షిస్తున్నారు. భేటీ సందర్భంగా సీఎం చంద్రబాబుతో పలు అంశాలపై చర్చించారు.

## టీడీపీ మహిళా కార్యకర్తల

# ఆప్యాయతే కొండంత బలం

**తోబుట్టువులు లేని నాకు మీరే అక్కలు, చెల్లెళ్లు**

**టీడీపీ మహిళా కార్యకర్తలతో నారా లోకేష్ భావోద్వేగం**

**రాఖీలు కట్టి యువనేతకు శుభాకాంక్షలు తెలిపిన మహిళా కార్యకర్తలు**



ఒంగోలు (చైతన్య రథం): టీడీపీ మహిళా కార్యకర్తల ఆప్యాయత, అండదండలు తనకు కొండంత బలమని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఒంగోలు పర్యటనలో భాగంగా టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశానికి హాజరైన మంత్రి నారా లోకేష్‌కు టీడీపీ మహిళా నాయకులు, కార్యకర్తలు ఆత్మీయంగా రాఖీలు కట్టారు. రక్షాబంధన్ సందర్భంగా మహిళా కార్యకర్తలు తనకు రాఖీలు కట్టడంతో మంత్రి లోకేష్ భావోద్వేగానికి గురయ్యారు. రాఖీలు కట్టిన మహిళా కార్యకర్తలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో ఆత్మీయంగా మాట్లాడారు. "నాకు తోబుట్టువులు లేకపోయినా.. మీరు నన్ను సొంత అన్న, తమ్ముడిలా ఆదరిస్తున్నారు. మీరే నా అక్కలు, నా చెల్లెళ్లు. మీరు చూపిస్తున్న ఆప్యాయత, అందిస్తున్న అండదండలే నాకు కొండంత బలం" అని మంత్రి నారా లోకేష్ భావోద్వేగంతో ప్రకటించారు.











### దేవుడిచ్చిన అక్కచెల్లెళ్లు మీరు..

# మీ ప్రేమాభిమానాలు మరువలేను

**- రాఖీ పండుగ సందర్భంగా మంత్రి లోకేష్ భావోద్వేగ ట్వీట్**









అమరావతి (చైతన్య రథం): తోడబుట్టిన అక్కచెల్లెళ్లు లేని తనకు దేవుడే కోట్లాదిమంది సోదరీమణులను తోడుగా ఇచ్చాడని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ భావోద్వేగానికి గురయ్యారు. రాఖీ పండుగ సందర్భంగా ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ.. "తోడబుట్టిన సోదరీమణులు లేని నాకు దేవుడే కోట్లాదిమంది సోదరీమణులను తోడుగా ఇచ్చాడు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడికి వెళ్లినా అక్కా చెల్లెళ్లు చూపించే ప్రేమాభిమానాలు మరువలేను. మహిళా లోకం ఆత్మీయత నాలో మరింత బాధ్యతను పెంచింది. విద్యార్థి దశనించే మహిళలను గౌరవించేలా పిల్లలకు నైతిక విలువల పాఠాలు బోధిస్తున్నాం. మహిళల భద్రత, సాధికారత ప్రజా ప్రభుత్వం బాధ్యత. ప్రాణ సమానమైన తెలుగింటి అక్కాచెల్లెళ్లకు రాఖీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని లోకేష్ పేర్కొన్నారు.

**రాఖీ కట్టిన మంత్రి సవిత, ఎమ్మెల్యే మాధవి**

రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని ఉండవల్లి నివాసంలో శుక్రవారం వేడుక నిర్వహించారు. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు బీసీ సంక్షేమ మంత్రి ఎస్ సవిత, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి రాఖీ కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తెలుగింటి ఆడపడుచులకు ఈ సందర్భంగా మంత్రి లోకేష్ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

# రూ.100 కోట్లతో 'రాడిసన్'

- అంతర్జాతీయ ప్రమాణాలతో ఫైవ్ స్టార్ హోటల్
- రవిశంకర్ గ్రూప్, రవిప్రియ హాస్పిటాలిటీస్ ఎల్ఎల్పీ సంయుక్త భాగస్వామ్యం
- స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు
- రాడిసన్ 5 స్టార్ హోటల్‌కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన




సంతనూతలపాడు (చైతన్య రథం): ప్రకాశం జిల్లా ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక రంగాల అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. సంతనూతలపాడు నియోజకవర్గం నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామంలో రూ.100 కోట్ల పెట్టుబడితో నిర్మించనున్న రాడిసన్ హోటల్‌కు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ భూమిపూజ, శంకుస్థాపన చేశారు. రవిశంకర్ గ్రూప్, రవిప్రియ హాస్పిటాలిటీస్ ఎల్ఎల్పీ సంయుక్త భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ హోటల్‌ను నిర్మించనున్నారు. ఒంగోలు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న తొలి ఫైవ్‌స్టార్ హోటల్‌గా ఇది నిలవనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్న రాడిసన్ హోటల్‌లో 151 విలాసవంతమైన గదులు, మల్టీ-క్యూసిన్ రెస్టారెంట్, ప్రీమియం బార్, లాంజ్‌వంటి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. అంతర్జాతీయ స్థాయి స్విమ్మింగ్ పూల్, లగ్జరీ స్పా, అత్యాధునిక ఫిట్‌నెస్ సెంటర్‌వంటి వసతులను కూడా ఏర్పాటు చేయనున్నారు. కార్పొరేట్ సమావేశాలు, సదస్సులు, ప్రభుత్వ కార్యక్రమాలు, వివాహాలు తదితర కార్యక్రమాల నిర్వహణకు 2,100 చదరపు మీటర్లకు పైగా విస్తీర్ణంలో భారీ బ్యాంకెట్ హాళ్లు, కాన్ఫరెన్స్ రూమ్‌లను నిర్మించనున్నారు. దీంతో ఒంగోలులో ఎంఐసీఈ, బిజినెస్ టూరిజం కార్యకలాపాలకు మరింత ఊతమివ్వనుంది. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి ఎన్‌హెచ్-16కు ఆనుకుని ప్రాజెక్టు ఏర్పాటు కానుండటంతో పారిశ్రామికవేత్తలు, వ్యాపార ప్రతినిధులు, పర్యాటకులకు ఈ హోటల్ ఎంతో అనుకూలంగా ఉండనుంది. ఒంగోలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత వేగాన్ని అందించనుంది. రాడిసన్ హోటల్ ఏర్పాటుతో నిర్మాణ దశతోపాటు హోటల్ కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత స్థానిక యువతకు ప్రత్యక్ష, పరోక్షంగా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. హాస్పిటాలిటీ, టూరిజం, రవాణా, సేవారంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. వీటితోపాటు సమీప ప్రాంతాల్లో భవిష్యత్‌లో హోటల్ మేనేజ్ మెంట్ సంస్థల వచ్చే అవకాశం ఉంది.

కార్యక్రమం అనంతరం తనని చూసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరితో ఫోటో దిగి ఆత్మీయంగా మంత్రి నారా లోకేష్ పలకరించారు. కార్యకర్తల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో రవిశంకర్ గ్రూప్ చైర్మన్ రవిశంకర్, మంత్రి బాల శ్రీ వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు విజయ్‌కుమార్, ఏలూరి సాంబశివరావు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, ఎమ్మెల్సీ శ్రీకాంత్, కలెక్టర్ రాజాబాబు, టూరిజం ఏపీ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ యాదవ్, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఏపీ కల్చరల్ కమిషన్ చైర్మన్ పొడపాటి తేజస్వి, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యం, మాజీ ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ, రవిశంకర్ గ్రూప్ సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.





















చైతన్యరథం



# డేట్ టైమ్ ప్లేస్ ఫిక్స్ చెయ్ జగన్..

# చర్చకు మళ్లీ సవాల్ చేస్తున్నా!

- ఏపీపీఎస్సీకి-డీఎస్సీకి తేడా తెలియని అజ్ఞాని జగన్
- 2024 ఎన్నికల కంటే 2శాతం అదనపు ఓట్లతో స్థానిక ఎన్నికల్లో గెలుస్తాం
- వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది బాబే, త్వరలో ప్రారంభించేదీ ఆయనే
- ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమన్వయ సమావేశంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్

ఒంగోలు (చైతన్య రథం): జగన్‌కు పదోసారి సవాల్ చేస్తున్నా. టైమ్ డేట్ ఫిక్స్ చెయ్, పులివెందులకి అయినా, తాడేపల్లికి కొంపకు అయినా వస్తా, చర్చకు మీరు సిద్ధమా? డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియని వారు నాకు నీతులు చెబుతారా? అని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశం శుక్రవారం ఒంగోలులో జరిగింది. ఈ సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ... డీఎస్సీపై 150 కేసులు వేయించినా, విజయవంతంగా పూర్తిచేసి టీచర్ ఉద్యోగాలు భర్తీచేశాం. అదీ మా చిత్తశుద్ధి. మీరు గతంలో నిర్వహించిన గ్రూప్-1 అవకతవకలపై కోర్టు పర్యవేక్షణలో విచారణ జరుగుతోంది. బాధ్యులపై యాక్షన్ తీసుకోవాలని కోర్టు చెప్పింది. ఈ సంవత్సరమేకాదు, రాబోయే మూడేళ్లు కూడా డిఎస్సీ నిర్వహిస్తాం. జగన్ వాళ్ల తాత వచ్చినా మమ్మల్ని అడ్డుకోలేరు. గొడ్డలిపార్టీ అధ్యక్షుడు జగన్‌కు నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందని శాపం ఉంది. వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయకుండా జాతికి అంకితం చేశారు.



ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి, పనులన్నీ పూర్తి చేస్తే క్రెడిట్ చోరీ అంటున్నారు. ఏనాడైనా ఆయన నిజం చెప్పారా? ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు, వైఎస్సార్, రోశయ్య, కిరణ్ కుమార్‌రెడ్డి, కెసిఆర్ పరిపాలన చూశా. జగన్‌లాంటి చేతగాని నాయకుడిని నేను ఇంతవరకు చూడలేదు" అని మంత్రి లోకేష్ ఎద్దేవా చేశారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కలిసికట్టుగా పనిచేస్తే సార్వత్రిక ఎన్నికలకంటే మరో 2శాతం మెజారిటీ ఓట్లతో ఘన విజయం సాధిస్తాం. కార్యకర్తలు మా చుట్టూకాకుండా ప్రజల చుట్టూ తిరగండి. పదవులు ఇచ్చే బాధ్యత నాది. అభివృద్ధి కార్యక్రమాలపై ఫీడ్ బ్యాక్ ఇవ్వండి. 4లక్షల మంది నాయకులను మై టీడీపీ యాప్ ద్వారా మానిటర్ చేస్తున్నాం. పార్టీ ఇచ్చే కార్యక్రమాలను సీరియస్‌గా తీసుకోండి. ఒంగోలు పోతురాజు కాల్వ, నల్లకాలువల అభివృద్ధికి వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించే బాధ్యత తీసుకుంటా. అవి చేశాక ప్రాధాన్యత క్రమంలో మిగిలినవి పనులు పూర్తి చేస్తాను. అభివృద్ధి, సంక్షేమం మన బాధ్యత. అయితే అది కేవలం పాస్‌పోర్టు లాంటిది మాత్రమే. కార్యకర్తలంతా ప్రజలవద్దకు వెళ్లి వారితో మమేకమవ్వండి. అదే మనకు శ్రీరామరక్ష. అహంకారంతో వ్యవహరిస్తే ప్రజలకు దూరం అవుతారు" అని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## రాష్ట్రం గాడిన పడాలంటే మరో 3సార్లు గెలవాలి

తెలుగుదేశం పార్టీది పెద్ద కుటుంబం. గత ఎన్నికల్లో జనసేన, బిజెపిలతో కలసి ప్రజల వద్దకు వెళ్లాం, 94శాతం సీట్లు గెలిచాం. మన ఐక్యత కొనసాగాలి. సీఎం, డిప్యూటీ సీఎంలకు క్లారిటీ ఉంది. కనీసం మరో మూడుసార్లు వరుసగా గెలిస్తేనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలం. సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు పోస్టులు పెట్టుకుంటే రాష్ట్రం నష్టపోతుంది. ఐదేళ్లు ఎన్నో ఇబ్బందులు పడ్డాం, దొంగకేసులు పెట్టారు. నాపై 23కేసులు ఉన్నాయి. అటెంప్ట్ మర్డర్, ఎస్సీ, ఎస్టీ కేసులు, ట్రాక్టర్ ర్యాష్ డ్రైవింగ్ పెట్టారు. జగన్మోహన్‌రెడ్డి మాదిరి నేను కంచుకోటలో పోటీచేయలేదు. 40ఏళ్లలో గెలవని మంగళగిరిలో 91వేల మెజారిటీతో గెలిచా, అది నా సత్తా" అని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

## జగన్ చేసిన తప్పులకు వైసీపీ నేతల బలి

జగన్ చేసిన తప్పుడు పనులకు కొందరు వైసీపీ నాయకులు ఈరోజు జైలుకు వెళ్తున్నారు. ఇప్పుడు కులం కార్డు తీస్తున్నారు. జగన్ సీఎం అయ్యాక బీసీ సోదరులకు 10శాతం రిజర్వేషన్ తగ్గించి, 17వేలమంది బీసీలకు పదవులు రాకుండా అడ్డుకున్నారు. తమ అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించిన అమర్నాథ్ గౌడ్‌ను దారుణంగా చంపేశారు. నందం సుబ్బయ్య, తోట చంద్రయ్యను కిరాతంగా హత్య చేశారు. మాజీమంత్రి సీదిరి అప్పలరాజు కొడుకు యాక్సిడెంట్ చేసి, పరారయ్యాడు. తండ్రి.. తన కొడుకుకు బదులు మరొకరిని ప్రవేశపెట్టారు. చనిపోయిన నిరుపేద కుటుంబాన్ని కనీసం ఆదుకోలేదు. కారుమూరి నాగేశ్వరరావు లిక్కర్ కేసులో అడ్డంగా బుక్కయ్యారు. లిక్కర్ రవాణాలో డబ్బులు కొట్టేశారు. అవినీతి సొమ్మును కోడలు అకౌంట్‌లో డిపాజిట్ చేశారు. ఈడి గుర్తించింది. మధ్యలో పారిపోయారు. తప్పు చేయకపోతే ఎందుకు పారిపోయారు. ఐబి, సిబిఐ పట్టుకొచ్చారు. దీనికి ప్రభుత్వానికి ఏం సంబంధం. మీరు చేసిన తప్పుల వల్లే జైలుకు వెళుతున్నారు. అధికారంలో ఉన్నపుడు కొల్లు, అచ్చెన్న, అయ్యన్నలపై తప్పుడు కేసులు బనాయించారు. ప్రస్తుత ఎంపీ విజయ్‌పై తప్పుడు కేసులుపెట్టి అరెస్టుకు ప్రయత్నించారు. వైసీపీ పాలనలో అరాచకాలను ప్రజలందరికీ చెప్పాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది" అని లోకేష్ పిలుపునిచ్చారు.

## అహంకారం వద్దు... కలిసి పనిచేయండి

"పార్టీ నాయకులు, కార్యకర్తలకు అహంకారం వద్దు. కలసికట్టుగా పనిచేద్దాం. ఒంగోలులో అద్భుతమైన ఎమ్మెల్యే, ఎంపి ఉన్నారు. సమస్యలుంటే పరిష్కరించుకుందాం. రాష్ట్ర భవిష్యత్తు కోసం మళ్లీమళ్లీ చంద్రబాబును సిఎంగా చేయాలి. చాలా కఠినమైన పరిస్థితుల్లో రాష్ట్రం ఉంది. రూపాయికి 94పైసలు జీతాలకు సరిపోతోంది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలని చంద్రబాబు అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నారు" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ... "ఒంగోలు నగర ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి అమృత్ 2.0 పథకాన్ని చేపట్టాం. కార్పొరేషన్‌కు తాజాగా రూ.78 కోట్లు మంజూరైంది. డ్రైన్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. డిజెఆర్ ట్రస్ట్ ద్వారా 6నుంచి 10వరకు 500మంది పేదపిల్లలను చదివిస్తున్నాం" అన్నారు. సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ మద్దిపాటి వెంకట్రాజు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణరాజు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు జడ్ శివప్రసాద్, ఉత్తరాంధ్ర పార్టీ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఒంగోలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.












చైతన్యరథం

# మహనీయుల సేవలు భావితరాలకు తెలియాలి





- ఒంగోలులో 20మంది విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి లోకేష్
- ప్రకాశం సంస్కృతి, పశుసంపదకు ఒంగోలు గిత్త ప్రతీక అని వ్యాఖ్య

ఒంగోలు, కిమ్స్ ఆసుపత్రి జంక్షన్ (చైతన్య రథం): సమాజానికి విశిష్ట సేవలందించిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్ ఫ్లై ఓవర్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన 20మంది ప్రముఖుల విగ్రహాలను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఒంగోలు నగరానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచే ఒంగోలు గిత్త విగ్రహాన్ని కూడా మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు.

### స్ఫూర్తిదాతల ఆలోచనలు నేటి యువతకు తెలియజేసేలా విగ్రహాల ఏర్పాటు

కిమ్స్ హాస్పిటల్ జంక్షన్ వద్ద 20మంది ప్రముఖుల విగ్రహాల ఏర్పాటు ఒంగోలు నగరానికి మరో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వివిధ రంగాల్లో స్ఫూర్తిదాయక సేవలు అందించిన మహనీయులను స్మరించుకునే అవకాశం కల్పించడం ద్వారా వారి గొప్పతనాన్ని నేటి తరానికి పరిచయం చేసే లక్ష్యంతో విగ్రహాలను ఏర్పాటు చేశారు. వారి జీవితాలు, సేవలు, స్ఫూర్తిదాయకమైన ఆలోచనలు నేటి యువతకు, భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని మంత్రి లోకేష్ అన్నారు. సామాజిక, సాంస్కృతిక, విద్యా, రాజకీయ, సాహిత్య తదితర రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖుల విగ్రహాలను ఒకేచోట ఏర్పాటు చేయడం అభినందనీయమని లోకేష్ పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం కనిపించే ప్రాంతంలో ఈ విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆయా మహనీయుల సేవలు, త్యాగాలు, వారి ఆశయాలు ప్రజలకు మరింత చేరువవుతాయని తెలిపారు.

### ఒంగోలుకు మరో ప్రత్యేక ఆకర్షణగా ఒంగోలు గిత్త విగ్రహం

ఒంగోలు జాతి పశువులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక గుర్తింపును చాటిచెప్పేలా కిమ్స్ ఆసుపత్రి జంక్షన్ వద్ద ఒంగోలు గిత్త విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఒంగోలు గిత్త విశిష్టతను భావితరాలకు పరిచయం చేయడంతో పాటు, ప్రకాశం జిల్లా సంస్కృతి, పశుసంపదకు ఇది ప్రతీకగా నిలవనుంది. కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రాంనారాయణ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించిన విగ్రహాలు:

- రొండా నారపరెడ్డి -మాజీ మంత్రి, మాజీ ఎంపీ, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు.
- దర్శి చెంచయ్య -స్వాతంత్ర్య సమరయోధుడు.
- మాదాల నారాయణ స్వామి (ఎంఎన్ఎస్) - మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, భారత్-చైనా మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు.
- నీలంరాజు వెంకట శేషయ్య -తెలుగు సాహితీవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ పాత్రికేయులు.
- కత్తి చంద్రయ్య -ప్రకాశం జిల్లా మొట్టమొదటి కలెక్టర్
- వరదా శ్రీరాముల నాయుడు - ఒంగోలు తొలి పురపాలక సంఘ అధ్యక్షులు, నాలుగుసార్లు చైర్మన్‌గా సేవలు.
- బివియల్ నారాయణ -'పావలా డాక్టర్', పేదల డాక్టర్‌గా పేరుగాంచిన వైద్య శిఖామణి.
- క్లౌ జాన్ ఎవరెట్ -సామాజిక సేవకులు.
- గోరంట్ల వెంకన్న -మహాదాత.
- భద్రిరాజు కృష్ణమూర్తి -ఆధునిక ద్రావిడ భాషాశాస్త్ర పితామహుల్లో ఒకరు.
- భానుమతి రామకృష్ణ -ప్రముఖ నటి, నిర్మాత, దర్శకురాలు, స్టూడియో అధినేత్రి, రచయిత్రి, గాయని, సంగీత దర్శకురాలు.
- గరికపాటి వరలక్ష్మి -ప్రముఖ నటి, గాయని, నిర్మాత, దర్శకురాలు.
- టి కృష్ణ -ప్రముఖ దర్శకులు, నిర్మాత, రచయిత.
- షేక్ చినమౌలానా -ప్రముఖ నాదస్వర విద్వాంసులు.
- ధారా రామనాథ శాస్త్రి -నాట్యావధాని, ప్రముఖ సాహితీవేత్త.
- నాగభైరవ కోటేశ్వరరావు -ప్రముఖ కవి, సాహితీవేత్త, సినిమా మాటల రచయిత.
- కలేకూరి ప్రసాద్ -కవి, రచయిత, అనువాదకులు, దళిత విప్లవకర్త
- పైడి తెరేష్ బాబు -ప్రముఖ హార్మోనిస్ట్, తబలా వాయిద్యకారులు, కవి, గాయకుడు, రచయిత, దళిత సాహితీవేత్త.
- మల్లవరపు జాన్ -రచయిత, కవి, సాహితీవేత్త.
- బండారు రామారావు -నాటక సమాజ నిర్వాహకులు, ఉపాధ్యాయులు.









# ఒంగోలు నగరానికి నిరంతర తాగునీటి సరఫరా దిశగా కీలక అడుగు

- నగర ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- రంగరాయుడు చెరువులో అమృత్ 2.0 తాగునీటి ప్రాజెక్టును ప్రారంభించిన మంత్రి నారా లోకేష్



ఒంగోలు, రంగరాయుడు చెరువు (చైతన్య రథం): ప్రకాశం జిల్లా ఒంగోలు నియోజక వర్గంలోని రంగరాయుడు చెరువులో అమృత్ 2.0 త్రాగునీటి ప్రాజెక్టును విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ంగోలు నగర ప్రజలకు 24 గంటలూ నిరంతరంగా తాగునీటి సరఫరా అందించే దిశగా రూ.424.42 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టింది. ప్రాజెక్టులో భాగంగా ఒంగోలు నగరంలోని మొత్తం 35 డిస్ట్రిబ్యూషన్ జోన్లను రీ-జోనింగ్ చేసి, 605.30 కిలోమీటర్ల పొడవున తాగు నీటి పంపిణీ నెట్‌వర్క్ అభివృద్ధి చేశారు. దీనిద్వారా 51,340 హౌస్ సర్వీస్ కనెక్షన్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి ఇంటికీ మెరుగైన తాగునీటి సరఫరా అందనుంది. నగరంలో నీటి సరఫరా వ్యవస్థను ఆధునీకరించి, ప్రజలకు నిర్ణీత సమయాల్లో మాత్రమే కాకుండా 24గంటలూ తాగునీరు అందుబాటులో ఉండేలా చేయడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం. పెరుగుతున్న ఒంగోలు నగర అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమర్థవంతమైన, స్థిరమైన నీటి సరఫరా వ్యవస్థ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, విజయ్‌కుమార్ స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.















చైతన్యరథం



# ఒంగోలులో మంత్రి నారా లోకేష్ రోడ్ షో

- ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ
- యువనేతకు అడుగడుగున అభిమానుల బ్రహ్మరథం
- భారీ డీజే, గజమాలలతో లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు
- సైకిల్‌తో హోర్డింగ్ కట్టి వినూత్నంగా మంత్రికి స్వాగతం
- గుమ్మడికాయలతో దిష్టి తీసి అభిమానం చాటుకున్న మహిళలు
- పూర్తిగా పసుపుమయంగా మారిన ఒంగోలు నగరం

*మంత్రి నారా లోకేష్ రాక సందర్భంగా ఒంగోలులో మాస్ జాతర నెలకొంది. యువనేతను చూసేందుకు రోడ్ల వెంట బారులు తీరిన జనం, డీజే మోతలు, గజమాలలతో స్వాగతం, సైకిల్‌తో అలంకరించిన హోర్డింగులు, గుమ్మడికాయలతో దిష్టి తీసిన మహిళలు.. మొత్తంగా నగరమంతా పసుపురంగులో మునిగిపోయింది. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ పర్యటనలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.*

ఒంగోలు (చైతన్య రథం): రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఒంగోలులో పర్యటించారు. ప్రకాశం జిల్లా కేంద్రంలోకి ఆయన అడుగుపెట్టిన వేళనుంచే నగరమంతా పండుగ వాతావరణం నెలకొంది. టీడీపీ శ్రేణులు, అభిమానులు రోడ్ల వెంబడి బారులుతీరి మంత్రికి అపూర్వ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు స్వయంగా ముందుండి బైక్ ర్యాలీని పర్యవేక్షించగా, వందలాది యువకార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై నినాదాలు చేస్తూ మంత్రిని అనుసరించారు. దారి పొడవునా భారీ డీజేలు మోగించడంతోపాటు, గజమాలలు వేసి కార్యకర్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## వినూత్న స్వాగతాలు.. సైకిల్ హోర్డింగ్ ప్రత్యేక ఆకర్షణ

మంత్రి పర్యటనలో భాగంగా కార్యకర్తలు ప్రదర్శించిన సృజనాత్మకత అందరినీ ఆకట్టుకుంది. ఒక ప్రాంతంలో సైకిల్‌ను ప్రత్యేకంగా అలంకరించి, దానిపై హోర్డింగ్ కట్టి వినూత్న రీతిలో మంత్రికి స్వాగతం పలికారు. మరోవైపు, మహిళా కార్యకర్తలు గుమ్మడికాయలతో మంత్రికి దిష్టి తీసి తమ ఆప్యాయతను చాటుకున్నారు. సంప్రదాయ తెలుగు నేల ఆచారాలను నెరవేరుస్తూ, మంత్రిపట్ల తమ అభిమానాన్ని చాటుకున్న దృశ్యాలు స్థానికుల్లో విశేష చర్చకు దారితీశాయి. నగరం మొత్తం పార్టీ జెండాలు, బ్యానర్లు, కటౌట్లతో పసుపు రంగులో కళకళలాడింది.

## కేఐఎంఎస్ జంక్షన్ వద్ద విగ్రహాల ఆవిష్కరణ

రోడ్ షో అనంతరం మంత్రి నారా లోకేష్, ఒంగోలులోని కేఐఎంఎస్ ఆస్పత్రి ఫ్లైఓవర్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన 20మంది మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ఒంగోలు జాతి పశువుల విశిష్టతను చాటిచెప్పేలా ఏర్పాటు చేసిన ఒంగోలు గిత్త విగ్రహంపై మంత్రి ప్రత్యేక హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రకాశం జిల్లా పశుసంపదకు, వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, భావితరాలకు దీని ప్రాముఖ్యతను పరిచయం చేస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రాంనారాయణ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్ రావు, ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమృత్ 2.0తో ఒంగోలు తాగునీటి కష్టాలకు చెక్

ఒంగోలు నగర ప్రజల దశాబ్దాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా మంత్రి నారా లోకేష్ రంగరాయుడు చెరువు వద్ద అమృత్ 2.0 ప్రాజెక్టును ప్రారంభించారు.

- (మిగతా వివరాలు 10లో)







# ఒంగోలులో మంత్రి నారా లోకేష్ రోడ్ షో

(9వ పేజీ తరువాయి)

రూ.424.42 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పథకం ద్వారా నగరంలో 51 వేలకుపైగా ఇళ్లకు కొత్తగా నల్లా కనెక్షన్లు ఇవ్వడంతోపాటు, 605 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణం చేపడతారు. నగరానికి 24 గంటలపాటు నిరంతరాయంగా తాగునీరు అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్టు మంత్రి వివరించారు. కేవలం నిర్ణీత సమయాల్లో కాకుండా రోజంతా నీటిని అందుబాటులో ఉంచడమే ఈ ప్రాజెక్టు ఉద్దేశమని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

## రక్షాబంధన్ వేడుకల్లో మంత్రి

పర్యటనలో భాగంగా రక్షాబంధన్ సందర్భాన్ని పురస్కరించుకుని ఒంగోలులో మహిళా కార్యకర్తలు మంత్రి నారా లోకేష్‌కు రాఖీలు కట్టారు. సోదర భావంతో మహిళలు తమ ఆప్యాయతను చాటుకోగా, మంత్రి కూడా వారితో ఆత్మీయంగా మాట్లాడి వారి అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్న వేడుకలో స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## యువనేతకు జన సమూహం స్వాగతం

మంత్రి రాక సందర్భంగా ఒంగోలు నగరంలో నెలకొన్న సందడి అంతా ఇంతా కాదు. యువనేతను ఒక్కసారి కళ్లారా చూసేందుకు రోడ్ల వెంబడి పెద్ద సంఖ్యలో జనం బారులు తీరారు. మహిళలు, యువకులు, వృద్ధులు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు మంత్రి వాహనశ్రేణిని అనుసరిస్తూ నినాదాలు చేశారు. టీడీపీ శ్రేణుల ఉత్సాహం, కార్యకర్తల భారీ సమీకరణ చూస్తే, పార్టీ క్షేత్రస్థాయిలో తనదైన బలాన్ని కొనసాగిస్తోందన్న సంకేతాలు స్పష్టంగా కనిపించాయి. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన పర్యటనలో మంత్రి వరుసగా అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూనే, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలతో నేరుగా మమేకమయ్యారు.

మొత్తంగా చూస్తే, ఒంగోలు పర్యటనలో మంత్రి నారా లోకేష్‌కు లభించిన ఆదరణ, ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు రెండూ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఒకవైపు రోడ్ షో సందడి, మరోవైపు తాగునీటి ప్రాజెక్టు ప్రారంభం, విగ్రహాల ఆవిష్కరణ వంటి పాలనాపరమైన కార్యక్రమాలతో ఈ పర్యటన ప్రకాశం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.
















# కరవు నుంచి సస్యశ్యామలానికి..

## నాలుగు జిల్లాలకు జలసిరుల వరం - వెలిగొండతో ఆర్థిక పరివర్తన ఖాయం

**కరవు నేలకు**
**కృష్ణమ్మ పరుగులు**

- మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర
- వెలిగొండ జలకళకు శ్రీకారం
- సాగు, తాగునీటికి శాశ్వత భరోసా
- ఆగస్టు 31న వెలిగొండ తొలిదశ ప్రారంభం
- 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు
- 15.25 లక్షలమందికి తాగునీరు

కౌంట్ డౌన్ 3

***30 మండలాలు.. 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు.. 15.25 లక్షల మందికి తాగునీరు.. మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు జలభాగ్యం అందించనున్న వెలిగొండ ప్రాజెక్టు. తొలిదశలోనే 1.19 లక్షల ఎకరాలు, 4 లక్షల మందికి తక్షణ ఊరట లభించనుండగా, దశాబ్దాలుగా వేధిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు ఈ జలాలు శాశ్వత పరిష్కారం చూపనున్నాయి. వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునిస్తూ, నాలుగు జిల్లాల ప్రజల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురానున్న వెలిగొండ కౌంట్‌డౌన్ సిరీస్‌లో ఇది ఆరో కథనమిది.***

వెలిగొండ ప్రాజెక్టును రెండు దశల్లో అమలు చేస్తున్నారు. తొలి దశలో ప్రధానంగా మార్కాపురం ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందించడమే లక్ష్యం. తొలిదశ పూర్తయితే సుమారు 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, దాదాపు 4 లక్షల మందికి తాగునీరు అందనుంది. ఆగస్టు 31న ప్రారంభమయ్యే జలప్రవాహం తొలుత ఈ ప్రాంతానికే చేరుతుంది కాబట్టి, మార్కాపురం ప్రజలకు ఇది తక్షణ ఊరట. శ్రీశైలం జలాశయం నుంచి 10.7 టీఎంసీ కృష్ణా వరద జలాలను నేరుగా నల్లమలసాగర్ రిజర్వాయర్‌కు తరలించడం ద్వారా ఈ ప్రయోజనానికి మార్గం సుగమమవుతుంది.

### పూర్తి ప్రాజెక్టు: నాలుగు లక్షల ఎకరాలకు పైగా

ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే సుమారు 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 15.25 లక్షలమందికి తాగునీరు అందించాలన్నది ప్రధాన లక్ష్యం. దాదాపు 30 మండలాల్లోని కరవు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు ఇది ప్రయోజనం చేకూర్చనుంది. రెండో దశలో సుమారు 3.28 లక్షల ఎకరాలకు సాగునీరు, 11.25 లక్షలమందికి తాగునీరు అందేలా ప్రణాళిక రూపొందించారు. అంటే తొలి దశతో పోలిస్తే, రెండోదశ పూర్తయ్యేనాటికి ప్రయోజనం పొందే ప్రాంతాల విస్తీర్ణం, జనాభా గణనీయంగా పెరుగుతాయి.

### జిల్లాల వారీగా ప్రయోజనం

*మార్కాపురం:* తొలిదశలో ప్రధాన లబ్ధిదారు ఈ ప్రాంతమే. సుమారు 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, నాలుగు లక్షలమందికి తాగునీరు అందించాలన్న లక్ష్యం ఈ ప్రాంత వ్యవసాయ, తాగునీటి సమస్యలకు కీలక పరిష్కారం కానుంది. దుర్భిక్ష ప్రాంతంగా పేరున్న మార్కాపురానికి వెలిగొండ జలాలు కొత్త వెలుగును తీసుకువస్తుందన్న కాంక్ష ప్రభుత్వానిది, ప్రజలది. ఇక్కడి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా మార్కాపురం జిల్లాను కూడా కొత్తగా ఏర్పాటు చేసింది. తద్వారా పరిపాలనాపరంగానూ ఈ ప్రాంతానికి ప్రాధాన్యం లభించింది.

*ప్రకాశం (పశ్చిమ ప్రాంతం):* వెలిగొండ ఈ ప్రాంతానికి జీవనాడిగా మారనుంది. కరవు తీవ్రత తగ్గడంతోపాటు వ్యవసాయ భూములకు స్థిరమైన నీటి వనరు లభిస్తుంది. జిల్లాలోని ఎగువ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా తగ్గే అవకాశముంది. దశాబ్దాలుగా ఈ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు వెలిగొండ జలాలు శాశ్వత పరిష్కారం చూపుతాయని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించడం ద్వారా ప్రజారోగ్యపరంగా కూడా ఈ ప్రాంతానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరనుంది.

*నెల్లూరు:* ప్రాజెక్టు రెండో దశ ద్వారా నెల్లూరు జిల్లాలోని ఎగువ, కరవు ప్రభావిత మండలాలకు సాగు, తాగునీటి ప్రయోజనం అందుతుంది. శ్రీశైలం ఎగువ ప్రాంతం నుంచి తరలించే జలాలు, పోలవరం ద్వారా కృష్ణా డెల్టాకు అందే నీటితో కలిపి చూస్తే, భవిష్యత్తులో నెల్లూరువంటి దిగువ జిల్లాలకూ నీటి భద్రత మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

*వైఎస్సార్ కడప:* ఈ జిల్లాలోని కరవు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు వెలిగొండ నీరు అత్యంత కీలకం. తాగునీటి భద్రత పెరగడంతోపాటు సాగు విస్తీర్ణం పెరిగే అవకాశముంది. ప్రాజెక్టు రూపకల్పనలోనే కడపను ప్రధాన లబ్ధిదారుగా చేర్చారు. రాయలసీమలోని ఈ జిల్లాకు వెలిగొండ జలాలు చేరడం, భవిష్యత్తులో రాయలసీమ మొత్తానికి విస్తరించే జల భద్రత విజన్‌లో ఒక కీలక అడుగుగా అధికారులు అభివర్ణిస్తున్నారు.

### వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో మార్పు

నీరు వచ్చిన ప్రాంతంలో కేవలం పంటలు మాత్రమే పెరగవు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తం మారుతుంది. పంటల విస్తీర్ణం పెరుగుతుంది, రైతుల ఆదాయానికి స్థిరత్వం వస్తుంది. పాడి పరిశ్రమ, వ్యవసాయ ఆధారిత ఉపాధి, చిన్న వ్యాపారాలు, రవాణా, మార్కెటింగ్‌వంటి రంగాలకు ఊతం లభిస్తుంది. ఇప్పటివరకు వర్షాధార వ్యవసాయంపైనే ఆధారపడిన రైతులు, నీటి లభ్యతతో పంటల ఎంపికలో మరింత స్వేచ్ఛ పొందే అవకాశం ఉంటుంది.

### భూగర్భజలాలపై ఒత్తిడి తగ్గుదల

ఉపరితల జలాలు అందుబాటులోకి రావడంతో బోర్లు, భూగర్భ జలాలపై ఆధారపడటం తగ్గుతుంది. దీనివల్ల విద్యుత్ వినియోగంపై ఒత్తిడి కూడా తగ్గే అవకాశముంది. ముఖ్యంగా వేసవిలో బోర్లు ఎండిపోయే ప్రాంతాల్లో ఇది గణనీయమైన ఉపశమనం కలిగిస్తుంది.

### ఫ్లోరైడ్ ప్రాంతాలకు ఆరోగ్య భరోసా

ఈ ప్రాంతాల్లో అనేకచోట్ల ఫ్లోరైడ్ ప్రభావిత భూగర్భజలాలే తాగునీటి ప్రధాన వనరుగా ఉన్నాయి. వెలిగొండ ద్వారా సురక్షితమైన ఉపరితల జలాలు అందుబాటులోకి వస్తే, ప్రజారోగ్యపరంగా దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరనుంది. అందుకే వెలిగొండను కేవలం సాగునీటి ప్రాజెక్టుగా కాకుండా, తాగునీటి భద్రతకు, ప్రజారోగ్యానికి సంబంధించిన ప్రాజెక్టుగా కూడా చూడాల్సి ఉంటుంది.

### జల్ జీవన్ మిషన్‌తో అనుసంధానం

మార్కాపురం జిల్లా పరిధిలోని ప్రతి ఇంటికీ జల్ జీవన్ మిషన్ ద్వారా నల్లా కనెక్షన్ ఇచ్చి సురక్షిత తాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి ఇప్పటికే హామీ ఇచ్చారు. వెలిగొండ జలాలను ఈ కేంద్ర పథకంతో అనుసంధానించడం ద్వారా, ప్రతి గ్రామీణ కుటుంబానికి కుళాయి ద్వారా నీరు అందించే లక్ష్యం మరింత సులభతరం కానుంది.

### భవిష్యత్తు దృష్టితో ప్రణాళిక

కేవలం ప్రస్తుత అవసరాలే కాకుండా, భవిష్యత్తులో ఈ ప్రాంతాల జనాభా, వ్యవసాయ అవసరాలు పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టును రెండు దశల్లో రూపొందించారు. తొలి దశ తక్షణ అవసరాలను తీరిస్తే, రెండో దశ దీర్ఘకాలిక భద్రతను కల్పిస్తుంది. మొత్తంగా చూస్తే, నాలుగు జిల్లాల్లోని 30 మండలాల ప్రజల జీవితాల్లో వెలిగొండ శాశ్వత మార్పు తీసుకురానుంది.

***(రేపటి కథనంలో: వెలిగొండ ఒక్కటే కాదు, పోలవరం, గంగా-గోదావరి-కావేరి అనుసంధానం వంటి బృహత్తర జల భద్రత విజన్‌లో వెలిగొండ పాత్ర ఏమిటి? రాయలసీమకు ఇది ఎలా వరంగా మారనుంది?)***



***వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని ప్రకటిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సోషల్ మీడియా పోస్ట్‌లో భావోద్వేగంగా స్పందించారు. 30 ఏళ్ల క్రితం తాను తీసుకున్న సంకల్పం ఇప్పుడు నెరవేరిందని పేర్కొంటూ, 1996 మార్చి 5న తానే ఈ ప్రాజెక్టుకు తొలి శంకుస్థాపన చేసినట్టు గుర్తు చేసుకున్నారు. వెలిగొండ ఫేజ్-1 ద్వారా 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్-2తో 3.283 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు లక్షలాది మందికి తాగునీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఆగస్టు 31న 10.7 టీఎంసీ నీటిని నల్లమల సాగర్‌కు విడుదల చేయనున్నట్టు ప్రకటించిన సీఎం, మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయడం ద్వారా పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్షను నెరవేర్చినట్టు తెలిపారు. దుర్భిక్ష ప్రాంతమైన మార్కాపురానికి వెలిగొండ ఒక వెలుగుల దండ అవుతుందని అభివర్ణించారు. కేవలం సాగునీరే కాకుండా ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి, పశ్చిమ ప్రకాశాన్ని పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని కూడా చంద్రబాబు హామీ ఇచ్చారు.***

# అకౌంటింగ్ రంగంలో ఏఐ శకం

- **'ప్రమాణ్ ఆపరేటింగ్ సిస్టమ్'ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి**
- **సాంకేతిక ఆధారిత సంస్థలను ప్రోత్సహిస్తామన్న చంద్రబాబు**



వెలగపూడి (చైతన్యరథం): కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డిజిటల్ సాంకేతికతతో రూపొందించిన 'ప్రమాణ్ ఆపరేటింగ్ సిస్టమ్'ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. 'ప్రామాణిక్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ అభివృద్ధి చేసిన ఈ ఏఐ అప్లికేషన్ అకౌంటింగ్, స్టాట్యూటరీ కాంప్లయన్స్ నిర్వహణను మరింత సులభతరం, వేగవంతం చేయనుంది. ఈ సందర్భంగా 'ప్రమాణ్ ఆపరేటింగ్ సిస్టమ్' పనితీరు, దాని సాంకేతిక సామర్థ్యాలు, ఏఐ ఆధారిత ఆటోమేషన్, డేటా సెక్యూరిటీ, భవిష్యత్ విస్తరణ అవకాశాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లో ఉన్న ఇతర సాఫ్ట్‌వేర్‌ల కంటే ఇది ఆధునిక పరిజ్ఞానంతో రూపొందిందని కంపెనీ చైర్మన్ లంకా దినకర్, ప్రతినిధులు ఆయనకు వివరించారు. ఏఐ ఆధారిత ప్లాట్‌ఫామ్‌ను సిద్ధం చేసిన కంపెనీ ప్రతినిధుల బృందాన్ని సీఎం ప్రత్యేకంగా అభినందించారు.

**'వికసిత్ భారత్-2047' దిశగా అడుగులు**

వ్యాపార సంస్థలు, చార్టర్డ్ అకౌంటెంట్లకు అత్యంత వేగవంతమైన, సురక్షితమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు తెలిపారు. 'వికసిత్ భారత్-2047' లక్ష్యాలకు అనుగుణంగా ఆర్థిక, వ్యాపార రంగాల్లో ఏఐ సాంకేతికతను అనుసంధానిస్తూ దేశవ్యాప్తంగా ఈ సేవలను విస్తరిస్తామని స్పష్టం చేశారు.

ఆవిష్కరణ జరిగిన రోజే 'ప్రామాణిక్ ఇన్ఫోటెక్' చైర్మన్ లంకా దినకర్ జన్మదినం కావడంతో ఆయన ముఖ్యమంత్రిని కలిసి ప్రత్యేక ఆశీస్సులు తీసుకున్నారు. సీఎం చేతులమీదుగా తమ ఏఐ ప్రాజెక్టు ప్రారంభం కావడం, ఆయన ఆశీస్సులు పొందడం మరపురాని అనుభూతి ఇచ్చిందని లంకా దినకర్ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కంపెనీ సీఈవో అవినాష్ రైనా, ముఖ్య కార్యనిర్వాహక సభ్యుడు ఆశిష్, చార్టర్డ్ అకౌంటెంట్లు మేఘన, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

**ప్రేమ, నమ్మకం, బాధ్యత, అనుబంధాలకు ప్రతీక**

## రక్షా బంధన్

**- ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ -**



అమరావతి (చైతన్యరథం): 'రాఖీ అనేది కేవలం ఒక దారం కాదు... అది ప్రేమకు, నమ్మకానికి, బాధ్యతకు, జీవితాంతం నిలిచే అనుబంధానికి ప్రతీక. నేటి సమాజంలో ప్రతి మహిళ గౌరవంగా, భద్రంగా జీవించే వాతావరణాన్ని కల్పించడం, కుటుంబ బంధాలను ప్రేమతో, పరస్పర గౌరవంతో కాపాడుకోవడం మనందరి బాధ్యత. రక్షా బంధన్ స్ఫూర్తి కేవలం అన్నాచెల్లెళ్ల బంధానికే పరిమితం కాకుండా... ప్రతి మహిళను గౌరవించే సంస్కృతిగా, ప్రతి కుటుంబాన్నీ ఏకంచేసే విలువగా, ప్రతి మనిషిలో మానవత్వాన్ని పెంపొందించే సందేశంగా నిలవాలి. ఈ పవిత్రమైన పర్వదినం ప్రతి ఇంట ఆనందం, ప్రతి హృదయంలో ప్రేమ, ప్రతి కుటుంబంలో ఐక్యత నింపాలని మనసారా కోరుకుంటున్నాను.' అంటూ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సామాజిక మాధ్యమం వేదికగా రాష్ట్ర ప్రజలందరికీ రక్షా బంధన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## అద్దంకిలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, టీజీ భరత్ పర్యటన

**- శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దర్శనం, ప్రత్యేక పూజలు**

**- 37 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభం**

**వాసవీ ఆర్యవైశ్య అన్నదాన సత్రం నిర్మాణానికి శంకుస్థాపన**



అద్దంకి (చైతన్యరథం) శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి సౌర విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. వ్రిద్ది ఇన్ఫ్రాటెక్ సహకారంతో రూ.12 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 37 కిలోవాట్ల సోలార్ ప్లాంట్‌ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. అద్దంకి పర్యటనలో భాగంగా శింగరకొండకు చేరుకున్న మంత్రులు తొలుత ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వాసవీ ఆర్యవైశ్య అన్నదాన సత్రం భవన నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేశారు. శింగరకొండకు వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలను మరింత మెరుగుపరి చేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని వారు తెలిపారు. దేవస్థానం అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఆలయ పరిసరాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.

# శ్రీకాకుళం జిల్లాలో ఎరువుల కొరత లేదు

- **రైతులు ఆందోళన చెందొద్దు**
- **అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు**
- **16 మంది డీలర్ల లైసెన్సు సస్పెన్షన్**
- **62 మందికి షోకాజ్ నోటీసులు**
- **వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లాలో ఖరీఫ్ సీజనుకు అవసరమైన ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఎరువుల లభ్యతపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. జిల్లాలో 1,65,583 హెక్టార్ల సాధారణ సాగు విస్తీర్ణానికి గాను ఇప్పటివరకు 1,51,857 హెక్టార్లలో వివిధ పంటలు సాగయ్యాయన్నారు. ఖరీఫ్ పంటలకు జిల్లాకు మొత్తం 37,707 టన్నుల యూరియా, 22,322 టన్నుల డీఏపీ అవసరం కాగా ఇప్పటివరకు 27,147 టన్నుల యూరియా, 10,815 టన్నుల డీఏపీ చేరిందని వివరించారు. ఇందులో 12,158 టన్నుల యూరియా, 5,277 టన్నుల డీఏపీని రైతు సేవా కేంద్రాలు, సొసైటీల ద్వారా ఏపీ ఏఐఎంఎస్ యాప్‌లో నమోదు చేసుకుని రైతులకు పారదర్శకంగా పంపిణీ చేశామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 11,132 టన్నుల యూరియా, 3,766 టన్నుల డీఏపీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.

రైతులకు ఎరువుల లభ్యతలో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. ఎరువులను నిర్ణీత ధరల కంటే అధికంగా విక్రయించే ప్రైవేట్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల నుంచి అందిన సమాచారం ఆధారంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించామని, నిబంధనలు ఉల్లంఘించి ఎరువులను అధిక ధరలకు విక్రయించిన 16 మంది ప్రైవేట్ డీలర్ల లైసెన్సు సస్పెండ్ చేసినట్టు వెల్లడించారు. మరో 62 మంది డీలర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని చెప్పారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేలా ఎరువుల విషయంలో అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు.

# ఉత్తరాంధ్రకు గోదావరి సింగారం

- **వచ్చే నెల 2న పోలవరం ఎడమ కాలువ ప్రారంభం**
- **ఉత్తరాంధ్రకు చేరుకోనున్న గోదావరి జలాలు**
- **పాయకరావుపేటలో 'జలహారతి' ఇవ్వనున్న సీఎం చంద్రబాబు**
- **పీఎల్ పురంలో ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు అనిత, రవీంద్ర**



పాయకరావుపేట (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను అందించే చారిత్రాత్మక ఘట్టానికి సర్వం సిద్ధమవుతోంది. వచ్చే నెల రెండో తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పాయకరావుపేట నియోజకవర్గంలో పోలవరం ఎడమ కాలువ ప్రారంభోత్సవం, జలహారతి ఘనంగా జరగనున్నాయి. వీటికి సంబంధించి పీఎల్ పురం వద్ద ముమ్మరంగా సాగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిపాడ్ స్థలాలను చూసి భద్రత, పార్కింగ్ ఏరియాల కేటాయింపుపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పక్కా ప్రణాళికతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ విజయకృష్ణన్, పోలీసు అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... 'ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పోలవరం ప్రాజెక్టును ఒక యజ్ఞంలా భావించి రాత్రింబవళ్లు శ్రమించి పూర్తి చేశారు. 'ఏ అంటే అమరావతి.. పి అంటే పోలవరం' అని సగర్వంగా చాటిచెబుతూ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న పోలవరం కల సాకారమై, గోదావరి జలాలు ఉత్తరాంధ్ర భూములను తాకడం ఎంతో సంతోషకరమైన విషయం" అని కొనియాడారు. కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ గండి బాబ్జీ, గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఆర్టీసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, టీడీపీ నాయకుడు చింతకాయల రాజేష్, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వెలిగొండ నిర్వాసితులకు అదనంగా

# రూ.169 కోట్ల ఎక్స్‌గ్రేషియా

- కటాఫ్ డేట్ తర్వాత 18 ఏళ్లు నిండిన యువతకూ చెల్లింపులు
- చివరి నిర్వాసితుడికి న్యాయం జరిగే వరకు పునరావాస ప్రక్రియ కొనసాగిస్తాం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల



మార్కాపురం (చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్టు కోసం భూములు, ఆస్తులు త్యాగం చేసిన ప్రతి ఒక్క నిర్వాసిత కుటుంబానికి పూర్తి న్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కట్టుబడి ఉన్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, టీడీపీ ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్‌బాబుతో కలిసి శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. అనంతరం నిర్వాసితులకు కేటాయించిన ఇంటి స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రతి చిట్టచివరి లబ్ధిదారునికి కూడా ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆధునిక దేవాలయాలైన ప్రాజెక్టుల నిర్మాణం కోసం త్యాగాలు చేసిన నిర్వాసిత కుటుంబాలకు ఎలాంటి అన్యాయం జరగకూడదన్నది ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. 2019 కటాఫ్ డేట్ తర్వాత కూడా 18 ఏళ్లు నిండిన అర్హులైన యువతకు ఎక్స్ గ్రేషియా చెల్లించేందుకు సీఎం చంద్రబాబు మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకున్నారన్నారు. గెజిట్, సోషియో ఎకనామిక్ సర్వేలో నమోదు కాకపోయినా, అవార్డు పాస్ కాని అర్హులైన యువతకు రూ.2 లక్షలు చొప్పున అదనంగా రూ.169 కోట్ల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు.

ప్రభుత్వానికి వచ్చిన 1800 గ్రీవెన్సులు, పిటిషన్లను క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేసిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఎక్స్ గ్రేషియా చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే 7,027 నిర్వాసిత కుటుంబాలకు రూ.905 కోట్ల విలువైన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని ప్రభుత్వం అందజేసిందని... అర్హులకు నెల రోజులకు సరిపడా ఉచిత రేషన్ కిట్లను కూడా అందజేస్తామని వెల్లడించారు.

ఈ నెల 31న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు విడుదల చేసి 'జలహారతి' ఇస్తామని మంత్రి తెలిపారు. చివరి నిర్వాసితుడికి సంపూర్ణ న్యాయం జరిగే వరకు ఈ పునరావాస ప్రక్రియ కొనసాగుతుందన్నారు. నిర్వాసిత కాలనీల్లో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, బడులు, కమ్యూనిటీ హాళ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తున్నామని చెప్పారు. గత పాలకులు పనులు పూర్తి చేయకుండా గ్రామాలు ఆదారని దుయ్యబట్టిన మంత్రి, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'సూపర్ ఎల్‌నినో' ప్రతికూల పరిస్థితుల్లోనూ సమర్థవంతంగా నీటి నిర్వహణ చేపట్టి డెల్టా పంటలకు నీరందిస్తోందని వివరించారు.

# 2047 నాటికి 50 శాతం పచ్చదనం లక్ష్యం

- పర్యావరణ పరిరక్షణలో ప్రజలనూ భాగస్వాములను చేస్తాం
- మొక్కలు నాటడమే కాదు... వాటి మనుగడపై ప్రత్యేక దృష్టి
- అన్ని శాఖలను సమన్వయం చేసుకుని లక్ష్యాలను సాధిస్తాం
- ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ నాగబాబు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అటవీ, వృక్ష సంపదను విస్తరించి 2047 నాటికి మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు తెలిపారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజలందరూ భాగస్వాముల య్యేలా మహోద్యమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. శుక్రవారం ఆయన మంగళగిరిలోని అరణ్య భవన్‌లో ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నాగబాబు మీడియాతో మాట్లాడుతూ... 'ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నాను. నాపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లకు కృతజ్ఞతలు. ఏపీ గ్రీన్ సొసైటీ నిర్దేశించుకున్న లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు పూర్తి చిత్తశుద్ధితో కృషి చేస్తాను. రాష్ట్రంలో పచ్చదనం పెంపు, అటవీ విస్తీర్ణం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాల సాధనకు ఏపీ కృషి చేస్తాను' అన్నారు.

### పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యం

'ప్రస్తుతం రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 22.96 శాతం ఉంది. 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, వృక్ష సంపదను కలిపి పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే మా ప్రధాన లక్ష్యం. ఇది కేవలం గణాంకాల కోసం పెట్టుకున్న లక్ష్యం కాదు. భావి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణం, మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. వాతావరణ మార్పులు ప్రపంచానికి సవాలుగా మారుతున్న ఈ సమయంలో పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. అందుకే ఏపీ-గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం అడవులకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి అనుకూలమైన ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచేలా కార్యాచరణ చేపడుతున్నాము. వ్యవసాయ భూములు, గ్రామాలు, పట్టణ ప్రాంతాలు, ప్రధాన రహదారుల ఇరువైపులా, కాలువ గట్లు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ప్రాంగణాలు, పరిశ్రమల పరిసరాలు, అనుకూలమైన బంజరు భూములు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాం. పెద్ద ఎత్తున మొక్కల పెంపకం, తోటల అభివృద్ధిని ప్రోత్సహిస్తాం.' అన్నారు నాగబాబు.




### అన్ని శాఖల సమన్వయంతో కార్యాచరణ

'ఈ బృహత్తర లక్ష్యం విజయం కావాలంటే ఒక్క శాఖతో సాధ్యమయ్యేది కాదు. వ్యవసాయం, ఉద్యానవన, పంచాయతీరాజ్, విద్య, పరిశ్రమలు, రెవెన్యూ, జలవనరులు, రవాణా, అటవీ శాఖలతో పాటు అన్ని సంబంధిత ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాం. ఏపీ గ్రీన్ కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే ఉండకూడదు. రైతులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత సంస్థలు, విద్యార్థులు, యువత, పారిశ్రామికవేత్తలతో పాటు ప్రతి పౌరుడినీ ఇందులో భాగస్వాములను చేయాలనుకుంటున్నాం. ఏపీ-గ్రీన్‌ను ఒక ప్రభుత్వ పథకంగా కాకుండా ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే గొప్ప ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మొక్కలు నాటడం మాత్రమే మా లక్ష్యం కాదు. నాటిన మొక్కలను బతికించడం, వాటిని సంరక్షించడం, అవి ఆరోగ్యంగా ఎదిగేలా చూడటమే అసలైన బాధ్యత. నాటిన ప్రతి మొక్క మనుగడపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. వాటి సంరక్షణ, నిర్వహణ కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం' అని నాగబాబు చెప్పారు.

# 'ఇంటింటికీ తెలుగుదేశం' @ 90.55 లక్షలు

- 33వ రోజు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం
- శుక్రవారం 2,07,428 ఇళ్లను సందర్శించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందనను నేరుగా తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న 'ఇంటింటికీ తెలుగుదేశం-2ఏళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం 33వ రోజు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా 2,07,428 ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. దీంతో 90 లక్షల మైలురాయి దాటింది. కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు మొత్తం 90.55 లక్షల ఇళ్లను పార్టీ శ్రేణులు సందర్శించాయి. ప్రతి గడపకు వెళ్లి ప్రతి కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలిసి... వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరిస్తున్నారు. రైతులు, మహిళలు, యువత, పేదలు, మధ్య తరగతి వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయా కుటుంబాలకు తెలియజేస్తున్నారు. అదే సమయంలో ప్రజల సమస్యలు, అభిప్రాయాలను నేరుగా తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటంతో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం మరింత ఉత్సాహంగా కొనసాగుతోంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా పెద్ద ఎత్తున భాగస్వాములవుతున్నారు.



చైతన్యరథం

# 'డంపింగ్ యార్డ్ రహిత' మున్సిపాలిటీలే లక్ష్యం



- భూమిలోని లెగసీ వేస్ట్‌ను అక్టోబరు 2 నాటికి పూర్తిగా తొలగించాలి
- పురపాలక శాఖ మంత్రి నారాయణ
- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని మున్సిపాలిటీలను డంపింగ్ యార్డ్ రహితంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన సచివాలయంలో లెగసీ వేస్ట్ (పాత చెత్త) తొలగింపు, ఫ్రెష్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాటు పురోగతిపై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్‌కుమార్ రెడ్డి, వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

**అక్టోబరు 2కల్లా లెగసీ వేస్ట్ ఖతం**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో వదిలివెళ్లిన 150 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ (పేరుకుపోయిన చెత్త)ను పూర్తిగా తొలగించే కార్యక్రమం శరవేగంగా జరుగుతోందన్నారు. ఇప్పటికే భూమిపైన ఉన్న చెత్తను సంపూర్ణంగా తొలగించామని, భూమి లోపల మిగిలి ఉన్న చెత్తను అక్టోబరు 2వ తేదీ (గాంధీ జయంతి) నాటికి పూర్తిగా తొలగించాలని అధికారులను, ప్రాజెక్టు ఏజెన్సీలను ఆదేశించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న 6 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి) ప్లాంట్ల ద్వారా రోజువారీగా సేకరించే చెత్తను అదే రోజు విద్యుత్ శక్తిగా మారుస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ ప్లాంట్లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేంత వరకు ఉత్పత్తి అయ్యే ఘన వ్యర్థాల నిర్వహణ కోసం 'ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లను' యుద్ధప్రాతిపదికన నెలకొల్పుతున్నట్టు తెలిపారు. ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. అక్టోబరు 2వ తేదీ నుంచి పట్టణాల్లో సేకరించిన మొత్తం ఫ్రెష్ చెత్తను డంపింగ్ యార్డులకు కాకుండా నేరుగా ఈ ప్రాసెసింగ్ ప్లాంట్లకే తరలించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన, స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.

# మూడు దశాబ్దాల కలను సీఎం చంద్రబాబు సాకారం చేశారు

- వెలిగొండ ప్రారంభోత్సవానికి ఊరువాడా వెల్లువలా తరలిరావాలి
- మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



మార్కాపురం (చైతన్యరథం): ఉమ్మడి ప్రకాశం పశ్చిమ ప్రాంత ప్రజల 30 ఏళ్ల కలను సీఎం చంద్రబాబు సాకారం చేశారని మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం ఆయన సహచర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, మార్కాపురం జిల్లా ప్రజా ప్రతినిధులతో కలిసి వెలిగొండ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... 30 ఏళ్ల క్రితం వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన చంద్రబాబు నాయుడు చేతుల మీదుగానే రేపు ప్రారంభోత్సవం జరగనుండ డం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసి ప్రజలను మోసం చేసిన ఘనత వైసీపీకే దక్కిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ చారిత్రాత్మక ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఊరువాడా, గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# డ్రగ్స్ వద్దు... క్రీడలు ముద్దు

- తిరుపతిలో నినదించిన క్రీడాకారులు, విద్యార్థులు
- తారకరామ స్టేడియం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ




తిరుపతి (చైతన్యరథం): క్రీడల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే అమరావతి ఛాంపియన్‌షిప్ ప్రధాన లక్ష్యమని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ' డ్రగ్స్ వద్దు-క్రీడలు ముద్దు' నినాదంతో పట్టణంలోని తారకరామ స్టేడియం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు శుక్రవారం నిర్వహించిన భారీ ర్యాలీని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, ఎస్పీ ఎల్.సుబ్బారాయుడుతో కలిసి ఆయన ప్రారంభించారు. శాప్ ఎండీ భరణి, అడిషనల్ ఎస్పీలు, హాకీ క్రీడాకారిణి రజని, భారీ సంఖ్యలో అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడాకారులు, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు. వారంతా డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ గత నాలు గు రోజులుగా 12 క్రీడా విభాగాల్లో అండర్-17, అండర్-23 విభాగాలకు చెందిన క్రీడాకారుల కోసం నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో పోటీలు నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని తిరుపతి తీసుకొచ్చామన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో సుమారు 15 వేల మంది క్రీడాకారులు, పీడీలు, పీఈటీలు, ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారన్నారు. వారందరికీ మెరుగైన బస, భోజన వసతులు కల్పించడంతో పాటు జిల్లా యంత్రాంగం శాప్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అన్ని పోటీలను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ఎలాంటి ఇబ్బంది, అవాంఛనీయ ఘటనలు, గాయాలు చోటుచేసుకోకుండా క్రీడాకారులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీలు నిర్వహించామని తెలిపారు. అమరావతి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న వారిలో సుమారు 65 శాతం మంది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు కాగా, 80 శాతానికి పైగా క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారేనని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారికి తదుపరి స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు అమరావతి ఛాంపియన్‌షిప్ ఒక అరుదైన వేదికగా నిలిచిందన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు పంపించేలా ప్రోత్సహిస్తామన్నారు. యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అండర్-17, అండర్-23 వయసు క్రీడాకారులు తమ తోటి విద్యార్థులు, యువతలో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీసు శాఖ, శాప్ ఆధ్వర్యంలో అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడాకారులు, విద్యార్థులతో కలిసి 'డ్రగ్స్ వద్దు బ్రో', 'డ్రగ్స్ వద్దు-క్రీడలు ముద్దు', 'డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్' అనే నినాదాలతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు. మాదకద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో యువత భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల అక్రమ వినియోగం, విక్రయాలపై కఠినంగా కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైన సందర్భాల్లో పీడీ యాక్ట్ కేసులు కూడా నమోదు చేస్తున్నామని చెప్పారు. ఈ మూడు మార్గాల్లో సమగ్రంగా చర్యలు చేపడుతూ తిరుపతిని మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శనివారం తిరుపతిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. అమరావతి ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన క్రీడాకా రులను ఘనంగా సత్కరిస్తామన్నారు. తిరుపతి వేదికగా ప్రారంభమైన ఈ క్రీడా సంబరాలను రానున్న సంవత్సరాల్లో మరింత పెద్ద ఎత్తున నిర్వహించేలా శాప్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామని వివరించారు.

శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు మాట్లాడుతూ అమరావతి ఛాంపియన్‌షిప్‌లో నాలుగు రోజుల పాటు ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు సామాజిక బాధ్యతతో కూడిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణ, ఫిట్‌నెస్‌కు ప్రతీకలుగా యువతకు ఆదర్శంగా నిలుస్తూ సమాజంలో మంచి మార్పు తీసుకురావ డంలో కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణకు అవగాహన సదస్సులు నిర్వహిం చామన్నారు. చట్టపరమైన చర్యలు చేపడుతున్న నేపథ్యంలో



క్రీడాకారులు తమ మద్దతు తెలిపారన్నారు. 'డ్రగ్స్ వద్దు-క్రీడలు ముద్దు', 'డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్' లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో యువత భవిష్యత్తు నాశనం కాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం, విక్రయం లేదా సంబంధిత సమాచారం ఉంటే వెంటనే 1972 టోల్‌ఫ్రీ నెంబరును సంప్రదించాలని సూచించారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేకంగా మొబైల్ యూనిట్ ఏర్పాటు చేసి విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటివరకు సుమారు 12 వేల మందికి గంజాయి ర్యాపిడ్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించగా 445 మందిని పాజిటివ్‌గా గుర్తించామని వెల్లడించారు. పాజిటివ్‌గా గుర్తించిన వారికి కేవలం కేసులు నమోదు చేయడం మాత్రమే కాకుండా అవసరాన్ని బట్టి కౌన్సిలింగ్, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

2 ఏళ్ల నమ్మకం
అభివృద్ధి, సంక్షేమం



రాష్ట్ర అభివృద్ధికి పట్టణాలు వృద్ధి కేంద్రాలనే దృక్పథంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో పట్టణాభివృద్ధి రంగంలో సమగ్ర సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. గతంలో నిలిచిపోయిన అమరావతి నిర్మాణానికి మళ్లీ ఊపిరి పోయడం నుంచి పట్టణ పేదలకు గృహాల పంపిణీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, మెట్రో ప్రాజెక్టుల పురోగతి, తాగునీటి వ్యవస్థల బలోపేతం, డిజిటల్ మున్సిపల్ పాలన, ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ వరకు ప్రతి రంగంలోనూ స్పష్టమైన మార్పు కనిపించింది. అభివృద్ధి అంటే కేవలం కొత్త నిర్మాణాలు కాదని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే మౌలిక సదుపాయాలు, పారదర్శక పరిపాలన, ఆధునిక పట్టణ సేవలు, సుస్థిర ప్రణాళికల సమ్మేళనమని ఈ ప్రభుత్వం కార్యరూపంలో చూపించింది. ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థల విశ్వాసాన్ని తిరిగి పొందుతూ అమరావతి అభివృద్ధికి భారీ నిధులను సమీకరించడం, పట్టణ స్థానిక సంస్థలను సాంకేతికంగా బలోపేతం చేయడం, పేదలు-మహిళలు-మధ్య తరగతి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేయడం ఈ రెండేళ్ల ప్రత్యేకతగా నిలిచాయి.

# పట్టణం... ప్రగతి పథం

- అమరావతి నిర్మాణానికి మళ్లీ ఊపిరి
- పాలనలో పారదర్శకత... అభివృద్ధికి ప్రాధాన్యత
- మున్సిపల్ శాఖకు రూ.14,538 కోట్ల భారీ బడ్జెట్ కేటాయింపు
- పట్టణాలు, నగరాల రూపురేఖలు మార్చిన కూటమి ప్రభుత్వం
- పట్టణ పేదల సొంతింటి కల సాకారం
- నిరుపేదల ఆకలి తీరుస్తున్న 'అన్న క్యాంటీన్లు'
- ప్రజలకు 'మన మిత్ర' వాట్సాప్ సేవలు




**రూ.14,538 కోట్ల బడ్జెట్, అమరావతి వేగం, మెట్రో ప్రాజెక్టులు, 'మన మిత్ర' సేవలతో జాతీయ స్థాయిలో మెరిసిన ఆంధ్రప్రదేశ్**

'ప్రజా రాజధాని-ప్రజా సంక్షేమం-ప్రజా సౌకర్యాలే అభివృద్ధికి అసలైన కొలమానం' అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వం, పట్టణాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా బలమైన పునాదులు వేసింది. ఈ రెండేళ్లలో చేపట్టిన సంస్కరణలు, అమలు చేసిన కార్యక్రమాలు, సాధించిన విజయాలు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే స్థిరమైన పట్టణాభివృద్ధికి నాంది పలుకుతున్నాయి.

**ప్రజా రాజధాని అమరావతి... మళ్లీ పరుగులు**

రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయిన అమరావతి రాజధాని నిర్మాణానికి 2024 జూన్‌లో ప్రభుత్వం మళ్లీ ఊపిరి పోసింది. గతంలో నిలిచిపోయిన రహదారులు, ప్రభుత్వ భవనాలు, మౌలిక వసతుల పనులను తిరిగి ప్రారంభించింది. అమరావతిని ప్రపంచ స్థాయి గ్రీన్, స్మార్ట్, సుస్థిర రాజధానిగా తీర్చిదిద్దేందుకు ప్రపంచ బ్యాంకు నుంచి 800 మిలియన్ డాలర్లు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నుంచి 788.8 మిలియన్ డాలర్ల ఆర్థిక సహకారం సాధించడం ఈ ప్రభుత్వంపై అంతర్జాతీయ సంస్థలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనం. 2025 జనవరి నుంచి ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టు అధికారికంగా అమల్లోకి రావడం, తొలి విడత నిధుల విడుదలతో నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. 35 ప్రధాన మౌలిక వసతుల ప్రాజెక్టులు, 350 కిలోమీటర్ల ప్రధాన రహదారులు, 1,500 కిలోమీటర్ల లే-అవుట్ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లు, విద్యుత్ వ్యవస్థల నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. అదే సమయంలో 4,026 ప్రభుత్వ నివాసాల నిర్మాణాన్ని తిరిగి ప్రారంభించడం ద్వారా పరిపాలనా రాజధాని నిర్మాణానికి కొత్త ఊపు తీసుకొచ్చారు.

**విశాఖ-విజయవాడ మెట్రోలకు ముందడుగు**

పట్టణ రవాణాలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విశాఖపట్నం మెట్రోను 46.23 కిలోమీటర్లు, 42 స్టేషన్లు, మూడు కారిడార్లతో, విజయవాడ మెట్రోను 38.40 కిలోమీటర్లు, 33 స్టేషన్లు, రెండు కారిడార్లతో రూపొందించి టెండర్ ప్రక్రియ ప్రారంభించింది. ఇది భవిష్యత్ పట్టణ రవాణాకు బలమైన పునాది.



**పట్టణ పేదలకు గృహాలు...**

పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షలకు పైగా టిడ్కో-పీఎంఏవై గృహాలను లబ్ధిదారులకు అందజేసింది.

ఇళ్లు మాత్రమే కాదు... రహదారులు, పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, అంగన్‌వాడీలు, పాఠశాలలు వంటి మౌలిక వసతులతో కూడిన సమగ్ర టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేస్తోంది.

**'మెప్మా' ద్వారా మహిళా సాధికారత**

మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం కొత్త మార్కెట్లను అందుబాటులోకి తెచ్చింది. ONDC వేదిక ద్వారా...1.37 లక్షల లావాదేవీలు, రూ.2.16 కోట్ల వ్యాపారం జరగడం విశేషం. 1.40 లక్షల మహిళా సంఘాల వ్యాపారాలను ఎంఎస్ఎంఈలుగా నమోదు చేసి బ్యాంకు రుణాలు, డిజిటల్ మార్కెటింగ్, ఈ-కామర్స్ అవకాశాలు కల్పించింది.

**ప్రతి పట్టణానికీ సురక్షిత తాగునీరు లక్ష్యం**

పట్టణ నీటి సరఫరాలో ప్రభుత్వం భారీ ప్రణాళికతో ముందుకెళ్తోంది. AMRUT, AIIB, UIDF పథకాల ద్వారా దాదాపు రూ.11,937 కోట్ల తాగునీటి ప్రాజెక్టులు చేపట్టింది. AIIB సహకారంతో 12 పట్టణాల్లో తొలి దశ పూర్తవగా, సుమారు 33లక్షల మందికి సురక్షిత తాగునీరు అందించే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయి. AMRUT 2.0 ద్వారా రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థలు తాగునీరు, డ్రైనేజీ, మురుగునీటి శుద్ధి వ్యవస్థల పరిధిలోకి వస్తున్నాయి.

**మురుగునీటి నిర్వహణలో కొత్త విధానం**

72 పట్టణాల్లో STPల కోసం భూముల సేకరణ, మరో 91 పట్టణాల్లో కొత్త మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణానికి చర్యలు చేపట్టడం ద్వారా పట్టణ పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది.

**స్వచ్ఛాంధ్ర... చెత్త నుంచి పరిశుభ్రత వైపు**

రాష్ట్రవ్యాప్తంగా పేరుకుపోయిన 1.53 కోట్ల టన్నుల వ్యర్థాల్లో 1.14 కోట్ల టన్నుల వ్యర్థాలను తొలగించడం ఒక పెద్ద విజయంగా నిలిచింది. అలాగే... 633 స్వచ్ఛ రథాలు, 200 ఈ-ఆటోలు, 12వేల ట్రైసైకిళ్లు ద్వారా ఇంటింటి చెత్త సేకరణను బలోపేతం చేశారు. విజయవాడ, విశాఖ వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్లతో పాటు రాజమహేంద్రవరం, నెల్లూరు, కడప, కర్నూలుల్లో కొత్త ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ప్రతినెలా మూడో శనివారాన్ని 'స్వచ్ఛాంధ్ర దినోత్సవం'గా నిర్వహిస్తూ ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం పెంచుతున్నారు.

**డిజిటల్ మున్సిపల్ పాలనకు శ్రీకారం**

ప్రజలకు మున్సిపల్ సేవలను సులభంగా అందించేందుకు ప్రభుత్వం డిజిటల్ సంస్కరణలు తీసుకొచ్చింది. 123 పట్టణ స్థానిక సంస్థలకు ఒకే సమగ్ర వెబ్‌సైట్, కామన్ డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేసింది. పురమిత్ర ERP ద్వారా ఆస్తి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, వివాహ నమోదు, ఫిర్యాదులు.. అన్నిటికీ ఒకే వేదికపైకి తీసుకొచ్చింది. వాట్సాప్ ఆధారంగా 'మన మిత్ర' సేవ ప్రారంభించడం ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించింది.

**భవన అనుమతుల్లో సంస్కరణలు**

సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం, డీమ్డ్ పర్మిషన్, మార్టిగేజ్ నిబంధనల సడలింపు వంటి నిర్ణయాలతో భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసింది. GIS ఆధారిత మాస్టర్ ప్లాన్లు, వెబ్-GIS పోర్టల్స్ ద్వారా భవిష్యత్ పట్టణాభివృద్ధికి ప్రణాళిక సిద్ధమవుతోంది.



**అన్న క్యాంటీన్లు... ఆకలికి భరోసా**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలు ఎక్కువగా ఎదురుచూసిన పథకాల్లో అన్న క్యాంటీన్లు ఒకటి.

2024 ఆగస్టు 15న తిరిగి ప్రారంభించి...

- 100 నుంచి 269 క్యాంటీన్లకు విస్తరించింది.
- రెండేళ్లలో 8.80 కోట్లకు పైగా భోజనాలు అందించింది.
- ఇందుకోసం ప్రభుత్వం రూ.243 కోట్ల సబ్సిడీ భరించింది. రోజువారీ కూలీలు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, నిరుపేదలకు ఇది నిజమైన సామాజిక భద్రతా కార్యక్రమంగా నిలిచింది.

**పట్టణ పాలనకు ఆర్థిక బలం**

2026-27 బడ్జెట్‌లో మున్సిపల్ శాఖకు రూ.14,538.68 కోట్లు కేటాయించడం ద్వారా ప్రభుత్వం పట్టణాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది. 33వేలకుపైగా పారిశుద్ధ్య కార్మికులకు ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ అందించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించడం వారి సంక్షేమంపై ప్రభుత్వ నిబద్ధతను చాటింది.



**ఏపీకి జాతీయ స్థాయిలో గుర్తింపు**

ఈ రెండేళ్లలో పట్టణాభివృద్ధి రంగంలో రాష్ట్రం పలు జాతీయ పురస్కారాలను అందుకుంది.

- విజయవాడకు సూపర్ స్వచ్ఛ లీగ్ గుర్తింపు
- గుంటూరు, తిరుపతిలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు
- విశాఖకు బెస్ట్ సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ అవార్డు
- రాజమహేంద్రవరానికి ప్రామిసింగ్ స్వచ్ఛ నగర గుర్తింపు
- మెప్మాకు 9 స్కోచ్ ప్లాటినం అవార్డులు
- మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయాలకు గిన్నిస్ వరల్డ్ రికార్డు... లభించడం రాష్ట్ర పట్టణాభివృద్ధికి లభించిన జాతీయ గుర్తింపుగా నిలిచింది.

శశికుమార్
తెలుగుదేశం సైనికుడు



# రిజిస్టర్డ్ వాల్యుయర్ల సమస్యల పరిష్కారానికి పల్లా చొరవ

●వాల్యుయర్ల ఇబ్బందులను సీఎం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ స్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తా

●టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్టర్డ్ వాల్యుయర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చొరవ చూపారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి ప్రాంతాలకు చెందిన రిజిస్టర్డ్ వాల్యుయర్ల ప్రతినిధులు శుక్రవారం గాజువాకలోని పార్టీ కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావుని కలిసి తమ సమస్యలను వివరించారు. 34AB కింద ఎంపానెల్‌మెంట్, వెరిఫికేషన్, ఆమోద ప్రక్రియ కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల సమయం, ప్రయాణ వ్యయం, ఆర్థిక భారం పెరుగుతోందని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా రిజిస్టర్డ్ వాల్యుయర్లు భూములు, భవనాలు, ప్లాంట్ అండ్ మెషినరీ, సెక్యూరిటీస్ అండ్ ఫైనాన్షియల్ అసెట్స్‌కు సంబంధించిన ఆస్తుల విలువ నిర్ధారణ (Valuation) వంటి కీలక సేవలను అందిస్తున్నారని ప్రతినిధులు పల్లాకు వివరించారు. రాష్ట్రంలో సుమారు 800 మంది రిజిస్టర్డ్ వాల్యుయర్లు సేవలందిస్తున్న నేపథ్యంలో, వారి ఇబ్బందులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ స్థాయిలో తగిన చర్యలు తీసుకునేలా చేస్తానని పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. 34AB కింద ఎంపానెల్‌మెంట్, వెరిఫికేషన్, ఆమోద ప్రక్రియను హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా విశాఖపట్నం, విజయవాడ లేదా తిరుపతిలో ఏదో ఒకచోట నిర్వహించే అంశంపై సంబంధిత అధికారులతో చర్చించి, నిబంధనలకు అనుగుణంగా సాధ్యమైన పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. వాల్యుయర్ల సమయం, ప్రయాణ భారం, వ్యయాన్ని తగ్గించేలా ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేలా చూస్తానని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు

● కార్యకర్తలే పార్టీ బలానికి మూలస్తంభాలు : ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు క్యాడర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించే కార్యకర్తలే తెలుగుదేశంపార్టీకి నిజమైన బలమని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, బాధ్యతలు కల్పించడం తెలుగుదేశం పార్టీ ప్రత్యేకత అని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా వివరించడంతో పాటు, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నాయకత్వంపై విశ్వాసంతో సమిష్టిగా పనిచేస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రానున్న రోజుల్లో విజయాలు కార్యకర్తల కృషిపైనే ఆధారపడి ఉంటాయని ఎమ్మెల్యే ఎంజీఆర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమాభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించండి

● శ్రేణులకు పిలుపునిచ్చిన టీడీపీ నేతలు



నరసాపురం (చైతన్యరథం): పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు అధ్యక్షతన జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ... ఎన్డీఏ కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును ప్రజలకు విస్తృతంగా నిర్వహిస్తున్న ఇంటింటికీ టీడీపీ ప్రచారం వేగవంతం చేయాలని జిల్లా శ్రేణులకు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేసేలా కార్యచరణ అమలు చేయాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు మాట్లాడుతూ... సర్ ఓటర్ల ప్రక్రియ గడువు ముగుస్తుందన్నందున క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు కోకన్వీనర్లు గ్రామ వార్డు మండల పట్టణ పార్టీల నాయకులు అత్యంత శ్రద్ధతో తుది ఓటర్ల జాబితా రూపొందించే వరకు తగిన శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 1వ తేదీన నరసాపురం నియోజవర్గంలో నిర్వహించు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తీర్మానించారు. పార్లమెంట్‌లోని అన్ని నియోజకవర్గాల టీడీపీ నూతన కార్యాలయాల నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. జిల్లా రాష్ట్ర అనుబంధ కమిటీలలో నియోజవర్గాల వారీగా కష్టించి పనిచేసిన నాయకులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ప్రతిపాదనలు రూపొందించి రాష్ట్ర అధిష్టానానికి నివేదిక సమర్పించాలని తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఏపీ భవన కార్మికుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వలవల మల్లికార్జున రావు, నర్సాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామాంజనేయరాజు జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పీతల మోహన్, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సిరినిడి రాజ్యలక్ష్మి, అనుబంధ కమిటీల కార్యవర్గ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# క్షేమంగా కాకినాడ చేరుకున్న మత్స్యకారులు... కుటుంబ సభ్యుల్లో ఆనందం



కాకినాడ (చైతన్యరథం): అంబేద్కర్ కోనసీమ జిల్లా ఓడలరేవు నుంచి సముద్రంలో చేపలవేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు ఎట్టకేలకు రాష్ట్రానికి చేరారు. ప్రభుత్వ సాయంతో పశ్చిమబెంగాల్ నుంచి అధికారులు కాకినాడకు తీసుకొచ్చారు. ఈనెల 3న చేపలవేటకు వెళ్లిన మత్స్యకారుల బోటు ఇంజిన్లో సమస్యలే తలెత్తడంతో తిరిగి రాలేకపోయారు. గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులకు పశ్చిమబెంగాల్ని శంకర్పూర్ జెట్టి వద్ద వారి ఆచూకీ లభ్యమైంది. తెరచాప వేసుకుని నీటి వాలుగా తీరానికి వెళ్లినట్టు బాధితులు తెలిపారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ రాజశేఖర్ మత్స్యకారులకు స్వాగతం పలికారు. 25 రోజులకు తమవారు ఇంటికి చేరడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.




# ఎండాడలో రూ.3.02 కోట్లతో బయో ఫెర్టిలైజర్ ల్యాబ్‌కు శంకుస్థాపన

●ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

●రసాయన ఎరువుల వినియోగం తగ్గించి.. సుస్థిర వ్యవసాయానికి ప్రోత్సాహం

●వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే ఉద్ఘాటన



విశాఖపట్నం (చైతన్యరథం): రైతులకు నాణ్యమైన జీవ ఎరువులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు నేల ఆరోగ్యాన్ని పరిరక్షించే లక్ష్యంతో విశాఖపట్నం జిల్లా ఎండాడలో సుమారు రూ.3.02 కోట్లు అంచనా వ్యయంతో నిర్మించనున్న బయో ఫెర్టిలైజర్ ప్రొడక్షన్ ల్యాబ్‌కు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద ఈ ప్రయోగశాలను ఏర్పాటు చేస్తుండగా స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ ఇంటర్వెన్షన్, నిల్వ సదుపాయాల ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని గుర్తు చేశారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున జీవ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న మూడు జీవ ఎరువుల ప్రయోగశాలల్లో ఒకటి విశాఖ జిల్లాలోని భీమిలి నియోజకవర్గం పరిధిలో ఎండాడకు రావడం సంతోషకరమన్నారు. ల్యాబ్‌ను సుమారు తొమ్మిది నెలల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రయోగశాలలో అజటోబాక్టర్, అజోస్పైరిల్లమ్, రైజోబియం వంటి జీవ ఎరువులను ఉత్పత్తి చేయనున్నారని, ఇవి నేలలో పోషకాల లభ్యతను పెంచడంతో పాటు వేరు వ్యవస్థ అభివృద్ధికి, నేల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడతాయని జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి తెలిపారు. జీవ ఎరువుల వినియోగం ద్వారా రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించి, సాగు ఖర్చును తగ్గించడంతో పాటు పర్యావరణహిత, సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించవచ్చని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే గణబాబుకి రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు



విశాఖపట్నం (చైతన్యరథం): రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు రామేశ్వరి, విమల విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గణబాబుకి పవిత్ర రాఖీ కట్టి, ఆశీర్వచనాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో సోదరభావం, శాంతి, సద్భావనలు వెల్లివిరియాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. తనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన బ్రహ్మకుమారీస్ సోదరీమణులకు గణబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజలందరి ఆశీస్సులు నాపై ఉండాలి

## : హెూం మంత్రి వంగలపూడి అనిత



నక్కపల్లి (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా నక్కపల్లిలోని తన నివాసంలో హోం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం శ్రావణమాస వ్రతం నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన వేదిక వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో ఈ క్రతువును కుటుంబ సభ్యులతో కలిసి చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పెద్దఎత్తున మహిళలు హాజరయ్యారు. పూజ అనంతరం వారికి చీరలు, వాయినాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాలుగేళ్లగా ఈ కార్యక్రమం చేపడుతునన్నట్లు చెప్పారు. ప్రజలందరి ఆశీస్సులు తనపై ఉండాలన్నారు. వచ్చే నెల 2న నియోజకవర్గానికి పోలవరం నీళ్లు వస్తున్నాయని, సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి జల హారతి ఇవ్వనున్నారని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.

### పోలీసులకు రాఖీ కట్టిన మంత్రి అనిత

రాఖీ పౌర్ణమి సందర్భంగా విధుల్లో ఉన్న పోలీసులకు మంత్రి అనిత రాఖీలు కట్టారు. తన నివాసంలో పోలీసులకు రాఖీలు కట్టి.. స్వీట్లు తినిపించారు. విధుల్లో ఉన్న పోలీసులు కుటుంబాలకు దూరంగా ఉంటారని, అందుకని తానే రాఖీలు కట్టినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి అక్కాచెల్లెమ్మ ఆనందంగా, సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## ఉత్తరకంచి గ్రామం రాష్ట్రంలో నెట్ జీరో విధానంలో మోడల్ విలేజ్‌గా నిలవాలి

**●100 శాతం సోలార్, బయోగ్యాస్ వినియోగంతో సమగ్ర నెట్ జీరో గ్రామంగా అభివృద్ధి చేయాలి : ఎంపీ సానా సతీష్‌బాబు**



కాకినాడ (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు మండలంలోని ఉత్తరకంచి గ్రామాన్ని రాష్ట్రంలోనే తొలి 100 శాతం సోలార్ విద్యుత్, బయోగ్యాస్ వినియోగంతో నెట్ జీరో మోడల్ విలేజ్‌గా అభివృద్ధి చేయాలని రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పంచాయతీ, విద్యుత్ శాఖ అధికారులతో గురువారం తన కొప్పవరం కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. నెట్ జీరో విధానం అమలుకు ఉత్తరకంచి గ్రామాన్ని పైలెట్ విలేజ్ గా ఎంపిక చేసి గ్రామంలో ప్రతి ఇంటి విద్యుత్ వినియోగం, సోలార్ అవకాశాలు, వ్యవసాయానికి సోలార్ పంపులు, బయోగ్యాస్, టాయిలెట్లు, అండర్‌గ్రౌండ్ పైప్‌లైన్లు తదితర అంశాలపై డోర్ టూ డోర్ సర్వే నిర్వహించాలని సూచించారు. నెట్ జీరో విధానంలో ప్రభుత్వ రాయితీలు, సోలార్ ద్వారా విద్యుత్ ఖర్చుల తగ్గింపు, భవిష్యత్ ఆదాయ అవకాశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వచ్చే అక్టోబర్ నాటికి ప్రాజెక్ట్‌ను ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ ఆదేశించారు. ప్రాజెక్ట్ పురోగతిపై సెప్టెంబర్ 10న మరో సమీక్షా సమావేశం నిర్వహిస్తానని, ఆ సమయానికి గ్రామంలో నెట్ జీరో విధానంపై సమగ్ర డోర్ టూ డోర్ సర్వే, విద్యుత్ వినియోగ వివరాలు, స్ట్రీట్ లైట్ల సోలారైజేషన్, బయోగ్యాస్, వ్యవసాయ సోలార్ పంపులు, నిధుల సమీకరణ, ప్రజల అవగాహన కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలపై తీసుకున్న చర్యలపై అధికారులు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**● వేమూరులో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**



వేమూరు (చైతన్యరథం): అమృతలూరు మండలంలో నిర్వహించిన రెండు ముఖ్య కార్యక్రమాల్లో వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ముందుగా అమృతలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన సముదాయాలకు 5 ఎకరాల స్థలాన్ని దానం చేసిన స్థలదాతల విగ్రహాలను మాజీ మంత్రి, గుంటూరు, ఉమ్మడి కృష్ణా–గుంటూరు జిల్లాల శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆవిష్కరించారు. "మీకోసం" ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొని, మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు, వినతులు, అభ్యర్థనలను స్వయంగా స్వీకరించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, తాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాలు, వైద్యం, వ్యవసాయం తదితర అంశాలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి, అర్హులైన ప్రజలకు తక్షణ పరిష్కారం అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందేలా "మీకోసం" కార్యక్రమాన్ని సమర్థవంతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థలదాతల కుటుంబ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి

నిడదవోలు (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు వ్యాఖ్యానించారు. గ్రామాలలో రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి సంక్షేమం, ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం నిడదవోలు నియోజకవర్గంలోని నిడదవోలు పట్టణ బూత్ నెం 23, "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి సంక్షేమం, ఇంటింటా తెలుగుదేశం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను అందజేసి, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయాన్ని పూర్వ వైభవానికి తీసుకొస్తాం

**● అభివృద్ధికి ప్రజా ప్రతినిధుల సంపూర్ణ సహకారం అందిస్తాం : ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తెలుగు భాష, సంస్కృతి, సాహిత్య పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బొమ్మూరు ప్రాంగణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి పూర్వ వైభవానికి తీసుకురావడానికి ప్రజాప్రతినిధులుగా తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. శుక్రవారం ఉదయం బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో 75 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి (RUDA గ్రాంట్) శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ... మాతృభాష పరిరక్షణ, అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాలతో పోలిస్తే మన ప్రాంతంలో మాతృభాష అభివృద్ధి, వినియోగం విషయంలో ఇంకా ముందుకు వెళ్లాల్సి ఉందని పేర్కొన్నారు. మాతృభాషలో విద్యాబోధన సాగడంతో పాటు పరిపాలనలోనూ తెలుగుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు. తెలుగు భాషను సామాన్యులకు మరింత సులభంగా, వ్యవహారికంగా అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన భాషా సంస్కరణలపై భాషావేత్తలు, మేధావులు, పెద్దలు చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలుగు భాషాభివృద్ధి, పరిరక్షణ లక్ష్యంగా తెలుగు విశ్వవిద్యాలయాన్ని స్థాపించారని గుర్తుచేశారు.

## డయేరియాపై అధికార యంత్రాంగం అప్రమత్తం... ప్రజలు ఆందోళన చెందవద్దు

**●కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో డయేరియా బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్**



పెనమలూరు (చైతన్యరథం): మండలం పరిధిలోని పునాదిపాడు, గొల్లగూడెం, కోలవెన్ను, ఉప్పులూరు, గోసాల, కొణతనపాడు తదితర ప్రాంతాల్లో నమోదైన డయేరియా కేసుల నేపథ్యంలో పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కంకిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే,రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కంకిపాడు పరిసర ప్రాంతాల్లో డయేరియా నియంత్రణకు అధికార యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉందని, ప్రజల ఆరోగ్య విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. పరిసర ప్రాంతాల్లో ఇప్పటివరకు 25 డయేరియా కేసులు నమోదయ్యాయి... 13 మంది కోలుకుని డిశ్చార్జ్ కాగా,ఇద్దరు ఔట్‌పేషెంట్లుగా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం 10 మంది ఇన్‌పేషెంట్లుగా కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రోగులందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, అవసరమైతే ఉన్నత స్థాయి వైద్యం కోసం పెద్ద ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయి. గ్రామాల్లో పారిశుధ్య పనులను ముమ్మరం చేయడంతో పాటు తాగునీటి పైప్‌లైన్ల నుంచి నీటి నమూనాలను సేకరించి ల్యాబ్ పరీక్షలకు పంపించామని ఎమ్మెల్యే తెలిపారు. భూగర్భ జలాల పరిస్థితిపై జియాలజిస్టులు,ఐవీఎ, జిల్లా కలెక్టర్‌తో అధికారులు నిరంతరం సమీక్షిస్తున్నారని చెప్పారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కంకిపాడు ప్రాంతంలోని మాంసం దుకాణాలు, ఫాస్ట్‌ఫుడ్, స్ట్రీట్‌ఫుడ్ బండ్లను 2–3 రోజుల పాటు తాత్కాలికంగా మూసివేయాలని సూచించినట్లు తెలిపారు. కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని,రాత్రి వేళల్లో కూడా వైద్యులు,అదనపు సిబ్బంది, అవసరమైన మందులను సిద్ధంగా ఉంచామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కోరారు.

## ఆడపడుచుల ఆత్మీయతకు ఎప్పటికీ విలువనిస్తా... అన్నగా అండగా నిలుస్తా

**●రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమాకు రాఖీలు కట్టిన ఆడపడుచులు**



విజయవాడ (చైతన్యరథం): ఆడపడుచుల ఆత్మీయతకు ఎప్పటికీ విలువనిస్తానని, ప్రతి ఆడబిడ్డకు అన్నగా అండగా నిలుస్తానని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎన్డీయే కూటమి కుటుంబానికి చెందిన మహిళలు, ఆడపడుచులు ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావుని కలిసి రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యే బొండా ఉమకు రాఖీలు కట్టి, ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. మహిళలు చూపించిన ప్రేమాభిమానాలకు ఎమ్మెల్యే బొండా ఉమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఆడపడుచును సోదరిగా భావిస్తూ, రాఖీ కట్టిన ప్రతి మహిళకు ప్రేమపూర్వకంగా చీరలను బహుమతిగా అందజేశారు. అనంతరం వారిని ఆత్మీయంగా పలకరించి, వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ... రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, నమ్మకానికి ప్రతీక అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలోని ప్రతి ఆడపడుచుతో కుటుంబ సభ్యుడిగా అనుబంధం కొనసాగిస్తానని తెలిపారు. ఎన్డీయే కూటమి కుటుంబంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, పార్టీ కార్యక్రమాల్లో మహిళలు చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. మహిళల సంక్షేమం, భద్రత, ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రతి ఆడపడుచు కుటుంబంలో సంతోషంగా, గౌరవంగా జీవించాలన్నదే తన ఆకాంక్ష అని బొండా ఉమా గారు తెలిపారు. మహిళలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే, పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆడపడుచుల ప్రేమాభిమానాలు తనకు ఎప్పటికీ ప్రత్యేకమైనవని.. వారి కుటుంబాలకు అన్నగా, ఆత్మీయుడిగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలు, ఆడపడుచులు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుకి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలపడంతో కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దేవినేని ఉమకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ప్రశంస



విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. పార్టీ పట్ల అచంచలమైన నిబద్ధత కలిగిన నేతగా.. విధేయతతో పనిచేస్తూ.. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, కార్యకర్తలకు నిరంతరం అండగా నిలవడంలో దేవినేని ఉమ చేస్తున్న కృషి అభినందనీయమని సీఎం ప్రశంసించారు. "నేటి శిక్షణ పొందిన కార్యకర్తే.. రేపటి సమర్ధ నాయకుడు" అనే లక్ష్యంతో పార్టీ శ్రేణులకు శిక్షణ అందిస్తూ, బలమైన నాయకత్వాన్ని క్షేత్రస్థాయిలో తీర్చిదిద్దేందుకు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల్లో యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులకు దేవినేని ఉమ మార్గనిర్దేశం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేయడం, ప్రజలకు పార్టీ సిద్ధాంతాలు--ప్రభుత్వ కార్యక్రమాలను చేరువ చేయడం వంటి అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేస్తూ ఆయన చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా.. కార్యకర్తలకు అండగా.. క్షేత్రస్థాయిలో టీడీపీకి మరింత బలమైన పునాదులు వేస్తున్న దేవినేని ఉమకు ముఖ్యమంత్రి చంద్రబాబు అందించిన ఈ ప్రశంస పార్టీ శ్రేణుల్లో, అభిమానుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

## విద్యుత్ అంతరాయంపై సంఘటనా స్థలానికి ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): నగరంలో ప్రముఖ వ్యాపార కేంద్రంగా ఉన్న పట్నం బజారు ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని వడ్డెర గూడెంలో 60 లక్షలు బండ్ల నగర్‌లో 28 లక్షలు, బాలాజీ నగర్‌లో 48 లక్షలు జియావుద్దీన్ కాలనీలో రూ. 45 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, మంచినీటి పైపులైన్ల నిర్మాణానికిల ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవానికి సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారాయణ లోకేష్ నాంది పలికారని తెలిపారు, ఇప్పటికే రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. గూగుల్, క్వాంటం వ్యాలీ వంటి ప్రముఖ సంస్థలు ఆంధ్రప్రదేశ్ కు క్యూ కట్టేలా చేశారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి ప్రముఖ కంపెనీలను తరిమికొట్టారని విమర్శించారు. పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రాన్ని పరిశ్రమలకు స్వర్గధామంగా మార్చారని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూనే వ్యాపార రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను బలపరచడం ద్వారా నియోజకవర్గంలో మరింత అభివృద్ధి సాధించుకోవచ్చన్నారు. ఒకే దేశం, ఒకే నాయకత్వం ద్వారా గొప్ప ప్రగతి సాధ్యపడుతుందని దేశంలో ప్రధాని మోదీ నాయకత్వం, రాష్ట్రంలో చంద్రబాబు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీకి పెరిగిన బలం

**● ప్రముఖ న్యాయవాది కొప్పుల మోహన్‌తో పాటు 50 కుటుంబాలు పార్టీలో చేరిక**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బుద్దా వెంకన్న కార్యాలయం హైకోర్టు ప్రముఖ న్యాయవాది, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొప్పుల మోహన్‌తో పాటు సుమారు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న నాయకత్వంలో, నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ కే. నాగుల్ మీరా సమక్షంలో, 49వ డివిజన్ అధ్యక్షుడు బడుగు వెంకన్న సహకారంతో కొప్పుల మోహన్ ఆయనతో వచ్చిన కుటుంబాలను టీడీపీ నాయకులు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుద్ధా వెంకన్న మాట్లాడుతూ... ప్రముఖ న్యాయవాది కొప్పుల మోహన్ తన కుటుంబ సభ్యులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరడం పట్ల హర్షణీయమన్నారు. మంచి ఆశయాలు, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న వ్యక్తి అని, ఆయన గురించి స్థానిక ప్రజలు సైతం ఎంతో సానుకూలంగా మాట్లాడుకుంటారని కొనియాడారు. కార్పొరేషన్ ఎన్నికలకు ముందు మోహన్ వంటి మంచి వ్యక్తి, న్యాయ పరిజ్ఞానం కలిగిన నాయకుడు టీడీపీలో చేరడం పశ్చిమ నియోజకవర్గంలో పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని బుద్ధా వెంకన్న అన్నారు. న్యాయవాదిగా ప్రజా సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహన, న్యాయ పరిజ్ఞానం భవిష్యత్తులో ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

**సామాజిక న్యాయానికి టీడీపీ పెద్దపీట: కే. నాగుల్ మీరా**

నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ కే. నాగుల్ మీరా మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే సామాజిక న్యాయానికి, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా ఉన్నత స్థానాలు కల్పించిన ఘనత టీడీపీకే దక్కుతుందని తెలిపారు. ఎన్టీఆర్ హయాం నుంచే అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించేందుకు టీడీపీ కృషి చేసిందని, జీఎంసీ బాలయోగి, ప్రతిభా భారతి, యనమల రామకృష్ణుడు వంటి నాయకులకు ఉన్నత పదవులు కల్పించడం అందుకు నిదర్శనమని నాగుల్ మీరా పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే యార్లగడ్డకు రాఖీలు కట్టిన నియోజకవర్గ మహిళలు



విజయవాడ (చైతన్యరథం): విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు జరిగాయి. ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు గన్నవరం నియోజకవర్గానికి చెందిన మహిళా సోదరమణిలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు నుదుటన తిలకం దిద్ది, మిఠాయిలు తినిపించారు. అనంతరం యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సోదర-సోదరీమణుల ఆప్యాయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే పండుగ అని అన్నారు. ఇలాంటి పండుగలు కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు వినుకొండ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలైన 'స్వర్ణాంధ్ర 2047 విజన్' పీ–4 అమలుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, వికసిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని వివరించారు. పేదరిక నిర్మూలనకు సమాజ భాగస్వామ్యం (పీ4) ఎంతో కీలకమని, దీని ద్వారా అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికీ అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సరఫరా మరియు సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి వేగంగా తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### చీఫ్‌విప్ కార్యాలయంలో రక్షాబంధన్

వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ వారి కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన మహిళలు చీఫ్ విప్, జీవీ ఆంజనేయులుకి రాఖీలు కట్టారు. రాక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని ఆయనకు సోదరభావాన్ని చాటుతూ మహిళా నాయకులు, కార్యకర్తలు ఆత్మీయంగా రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. తనపై నియోజకవర్గ మహిళలు చూపుతున్న అభిమానం, ఆప్యాయతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అక్కాచెల్లెళ్లందరి ఆశీస్సులు, ఆదరాభిమానాలు తనకు నిరంతరం ఉండాలని, మహిళల సంక్షేమం మరియు రక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.

## రూ.4.30 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**●పెండింగ్ సమస్యలకు పరిష్కారం దిశగా గుంటూరు పశ్చిమలో వేగంగా అభివృద్ధి: ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసి అభివృద్ధికి కొత్త ఊపు తీసుకొచ్చామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. దాదాపు రూ. 4,30,50,000 వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జేకేసీ నగర్‌లో శేషయ్య హాస్పిటల్ వెనుక ప్రాంతంలో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం 39వ డివిజన్‌లోని నేతాజీ మున్సిపల్ హైస్కూల్ సమీపంలో సీసీ డ్రైన్, రోడ్డు నిర్మాణ పనులకు, కృష్ణబాబు కాలనీ 1వ లైన్‌లో సీసీ డ్రైన్, రోడ్డు పనులకు, నాయీబ్రాహ్మణ కాలనీ 5వ లైన్ మెయిన్ రోడ్డులో సీసీ డ్రైన్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...** గుజ్జనగుండ్ల, నేతాజీనగర్, నాయీబ్రాహ్మణ కాలనీ, జేకేసీ రోడ్ ప్రాంతాల్లో ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న అనేక సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గతంలో టెండర్లు పూర్తయినప్పటికీ, కొన్ని కాంట్రాక్టర్లు పనులు చేపట్టకపోవడం, కొందరు బ్లాక్‌లిస్ట్‌లోకి వెళ్లడం వంటి కారణాలతో అభివృద్ధి పనులు ఆలస్యమయ్యాయని పేర్కొన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు అత్యంత అవసరమైన పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి పూర్తి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. జేకేసీ కాలేజీ రోడ్డులో ప్రస్తుతం తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉందని స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

## జగ్గయ్యపేట ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక... 170 అర్జీలు స్వీకరణ

జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణం సీతారాంపురంలోని ఎస్‌వీవీఎస్ కళ్యాణ మండపం (కొత్త వేంకటేశ్వర స్వామి కళ్యాణమండపం) నందు స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో జి.అనిల్ కుమార్, జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి అధికారులు నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, అధికారులు వేగంగా స్పందించి ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## మత్స్యకారుల ప్రయోజనాల విషయంలో రాజీలేదు

**●కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**●ప్రజాప్రతినిధులందరం అండగా ఉంటాం : ఎమ్మెల్యే సోమిరెడ్డి**



నెల్లూరు (చైతన్యరథం): మత్స్యకారుల సంక్షేమం, వారి ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు మత్స్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన మత్స్యకార సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా మత్స్యకారులతో ఉన్న అనుబంధంతో వారి సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులంతా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించిన నాటి నుంచి మత్స్యకారులు పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మత్స్యకారులకు ఆశించిన స్థాయిలో ప్రయోజనం కలగలేదని విమర్శించిన ఆయన.. కూటమి ప్రభుత్వం వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వేటవిరామ భృతిని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచడంతో పాటు ఎక్కువ మంది మత్స్యకారులకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. సబ్సిడీపై వివిధ సౌకర్యాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రూ.1.20 కోట్ల విలువైన డీప్‌సీ బోటు కొనుగోలుకు ప్రస్తుతం 40 శాతం సబ్సిడీ ఉందని, సీఎస్ఆర్ నిధుల ద్వారా దానిని 60 శాతానికి పెంచేందుకు కలెక్టర్‌తో చర్చించినట్లు వెల్లడించారు. ఈ సబ్సిడీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే జిల్లా మత్స్యకారులు తమిళనాడు, కారైకాల్ మత్స్యకారులతో పోటీపడి సముద్ర వేట సాగించగలరన్నారు. బోట్లను ట్రాక్ చేసే పరికరాలను కూడా ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సోమిరెడ్డి పిలుపునిచ్చారు.

## శరవేగంగా వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లు

**● మంత్రులతో కలిసి పనులను పరిశీలించిన గూడూరి ఎరిక్షన్‌బాబు**



యర్రగొండపాలెం (చైతన్యరథం): నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వెలిగొండ జల ప్రదాత నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి, నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వెలిగొండ జలాలతో యర్రగొండపాలెం నియోజకవర్గ రైతుల చిరకాల స్వప్నం సాకారం కానున్న ఈ చారిత్రాత్మక ఘట్టానికి నియోజకవర్గ ప్రజలు, రైతులు, యువత, మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని గూడూరి ఎరిక్షన్‌బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దోర్నాల మండలం గంటవాని పల్లి గ్రామ వెలిగొండ ఫీడర్ కెనాల్ వద్ద జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ముఖ్యమంత్రి టూర్ కోఆర్డినేటర్ రఘు, వెలిగొండ ప్రాజెక్ట్ అధికారులు మరియు దోర్నాల మండల నాయకులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్, వెలిగొండ ప్రాజెక్ట్ పనులు, ఫీడర్ కెనాల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు మరియు ఇతర అంశాలపై అధికారులతో సమీక్షించారు.

## జెన్-జీ యువత ఆకాంక్షలను ప్రభుత్వానికి తెలియజేస్తా

**● ఈ రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో 7 లక్షల ఉద్యోగాలు : ఎమ్మెల్యే కోటంరెడ్డి**



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని అన్నమయ్య సర్కిల్ శ్రీచైతన్య జూనియర్ కాలేజ్‌లో విద్యార్థిని, విద్యార్థులతో ఆత్మీయ భేటీ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులతో మూడు గంటల పాటు ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. యువతకు 20లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, నిత్యం ప్రజల్లో ఉండడం నాకు ఎంతో ఇష్టమని, కాబట్టే వినూత్న కార్యక్రమాలతో ప్రజల్లో ఉంటానని అన్నారు. గత మూడు ఎన్నికల్లో నెల్లూరు రూరల్ ప్రజలు నన్ను ఎంతగానో ప్రజలు ఆదరించారని, యువత భవిష్యత్తు కోసం నారా లోకేష్ బంగారు బాట వేస్తున్నారని, జెన్-జీ యువత అంటే నాకెంతో ఇష్టమని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా నెల్లూరు రూరల్‌లో స్థానిక శాసనసభ్యుడుగా పనిచేస్తానని యువత ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఇంటింటి ప్రచారం చేప్టిన ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మీ గజపతిరాజు

విజయనగరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా "రెండేళ్ల నమ్మకం – సంక్షేమం, అభివృద్ధి" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గొల్లలపేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు... అనంతరం మటికాన వీధి జంక్షన్‌లో నిర్వహించిన బహిరంగ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు, మరియు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. రాష్ట్రానికి వస్తున్న అనేక పెట్టుబడుల వలన రాబోయే రోజుల్లో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, సంక్షేమంతో పాటు అభివృద్ధిని పరుగులుపెట్టిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరచాలని కోరారు.



# గుడివాడలో జోరుగా అభివృద్ధి కార్యక్రమాలు...

## భూమిపూజ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): గుడివాడ నియోజకవర్గంలో గత మూడు రోజులుగా అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు. ఇందులో భాగంగా మూడో రోజు శుక్రవారం గుడివాడ రూరల్ మండలంలో కోటి రూపాయల పైగా సాస్కి నిధులతో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాము భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. లింగవరం గ్రామంలో రూ.71 లక్షల సాస్కి నిధులతో అప్రోచ్ రోడ్డు, మోటూరు గ్రామంలో రూ.40 లక్షల నిధులతో రైల్వే స్టేషన్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాము.... లింగవరం గ్రామంలో రూ.3లక్షల ఎస్డీఎస్ నిధులతో ఏర్పాటు చేసిన త్రాగునీటి బోర్‌ను ప్రారంభించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు స్థానిక ప్రజలు, నాయకులు, మహిళలు, యువత ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... నేను ఏ గ్రామానికి వెళ్లినా రోడ్ల సమస్య ప్రధానంగా నా దృష్టికి వస్తుంది. ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడితేనే గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది. అందుకే అవకాశం ఉన్న ప్రతి పథకం నుంచి నిధులు తీసుకొచ్చి రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రధాన రహదారుల అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.11 కోట్ల సాస్కి నిధులను తీసుకొచ్చామని... ఈ నిధులతో గ్రామాల్లో వేగవంతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో ప్రధాన రహదారులతో పాటు గ్రామాల్లోని అంతర్గత రోడ్ల సమస్యలను కూడా ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ఎంత ముఖ్యమో... ప్రజలకు ఎంత చేరువగా ఉండాలన్నది కూడా అంతే ముఖ్యంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నానన్నారు. గ్రామాల్లో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు ఒక్కసారిగా పరిష్కారం కావడం సాధ్యం కాదని... ఆర్థిక పరిస్థితులను కూడా ప్రజలు అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము కోరారు. ప్రతి ఒక్కరికీ తమ ప్రాంతంలో ఉన్న సమస్యే అత్యంత ప్రాధాన్యంగా కనిపిస్తుందనీ, నేను ఎక్కడికి వెళ్లినా 20 ఏళ్లుగా మా ప్రాంతంలో సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజలు చెబుతున్నారన్నారు. సమస్యలు ఆకాశమంత పేరుకుపోయి ఉన్నాయనీ, వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మార్కాపురం (చైతన్యరథం): ఈనెల 31వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా నీటి విడుదలకు ఎటువంటి ఆటంకాలు జరగకుండా ఉండాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో మహిళలు 1001 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బయలుదేరి దోర్నాల బస్టాండ్ సప్తగిరి సెంటర్ మీదుగా కాలేజీ రోడ్‌లో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి ఆలయం వరకు కలశాలు ఎత్తుకొని గోదావరి, కృష్ణ, పెన్నా నది జలాలతో గంగమ్మ తల్లికి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మేనేజ్మెంట్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కందుల రామిరెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి, కుమార్తె భవ్య నందిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కందుల రామిరెడ్డి మాట్లాడుతూ... వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తితో చంద్రబాబునాయుడును ఈ ప్రాంత ప్రజలు దైవంగా భావిస్తున్నారని గత నాలుగు రోజులు నుండి మార్కాపురం నియోజకవర్గంలో వెలిగొండ ప్రాజెక్టు నీటి విడుదలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని ప్రతిరోజు ఒక కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని అన్నారు. శుక్రవారం 1,001 మహిళలు కలశాలతో గంగమ్మ తల్లికి గోదావరి, కృష్ణ, పెన్నా జలాలతో అభిషేకం జరిపామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మంత్రి నారాయణకు రాఖీ కట్టిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): రక్షాబంధన్ పండగ వేళ విజయవాడలో రాష్ట్ర స్థాయి ప్రముఖుల మధ్య ఆత్మీయ దృశ్యం ఆవిష్కృతమైంది. నెల్లూరు జిల్లా కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సాంప్రదాయబద్ధంగా మంగళహారతి పట్టి, సోదర భావంతో రాఖీ కట్టి రక్షాబంధన్ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన కోవూరు ఎమ్మెల్యేకు మంత్రి నారాయణ మిఠాయిలు తినిపించి వేద ఆశీస్సులు అందించడమే కాకుండా, ప్రజాక్షేత్రంలోనూ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిలోనూ ఆమె మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## కూటమి నేతలకు రాఖీ కట్టిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

సాలూరు: పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలకు మంత్రి సంధ్యారాణి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కూటమి నేతలకు రాఖీలు కట్టారు. అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావడంతో సందడి నెలకొంది. సోదరీ సోదరుల మధ్య అనుబంధానికి ప్రతీక రాఖీ లేదా రక్షాబంధన్. ఇది కేవలం ఒక వేడుక మాత్రమే కాదు... జీవితాంతం ఒకరికొకరు అండగా ఉంటామని చేసుకునే దివ్య ప్రతిజ్ఞ. అని మంత్రి సంధ్యారాణి వెల్లడించారు.



## వైజాగ్‌లో ఏఐ డాటా సెంటర్ 2028 నాటికి ప్రారంభం



విశాఖపట్నం (చైతన్యరథం): గూగుల్ భారత్‌లో తన స్మార్ట్‌ఫోన్, ఏఐ ప్రాజెక్టులను విస్తరిస్తోంది. మీడియా నివేదికల ప్రకారం, గూగుల్ భారత్‌లో తన ప్రధాన ఏఐ మౌలిక సదుపాయాల ప్రాజెక్టును వేగంగా విస్తరిస్తోంది. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో 1 గిగావాట్ ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. దీని నిర్మాణ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. అంతేకాకుండా, ఈ ప్రాజెక్ట్ మొదటి దశలో ఉందని, రాబోయే 24 నుంచి 30 నెలల్లో ఇది పూర్తి అవుతుందని అంచనా వేస్తున్నారు.

**ఏకకాలంలో అనేక మౌలిక సదుపాయాల కల్పన**

నివేదిక ప్రకారం, ఈ మొత్తం ప్రాజెక్టుకు ఏకకాలంలో బహుళ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని గూగుల్ అధికారి అలెగ్జాండర్ స్మిత్ పేర్కొన్నారు. ఈ సంస్థ ఏప్రిల్‌లో విశాఖపట్నంలో 1+జి ఏఐ డేటా సెంటర్ హబ్ నిర్మాణాన్ని ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు మొదటి దశ 2028 నాటికి ప్రారంభం కావచ్చని ఇప్పుడు భావిస్తున్నారు. అంతేకాకుండా, ఈ మొత్తం ప్రాజెక్టును పూర్తిగా కార్యరూపం ఇవ్వడానికి ఐదు సంవత్సరాల వరకు పట్టవచ్చు. అంతేకాక, ఆ కంపెనీ 2025 నుంచి 2030 మధ్య దేశంలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది.

**భారత్‌లో ఏఐ సేవలు మరింత వేగవంతం**

గూగుల్‌కు, భారత్‌లో తన ఏఐ సేవలను బలోపేతం చేయడంలో ఈ ఏఐ హబ్ కీలక పాత్ర పోషించగలదు. అంతేకాకుండా, తమ ఏఐ హబ్, సేవలకు భారత్ ఒక ఆశాజనకమైన మార్కెట్ అని ఆ సంస్థ విశ్వసిస్తోంది. ఇది భారత్‌లోని ప్రజలకు అనేక అవకాశాలను కల్పించగలదు.

**ఇంటర్నెట్ నెట్‌వర్క్ బలోపేతం**

మీ సమాచారం కోసం, గూగుల్ తన ఏఐ డేటా సెంటర్‌ను విస్తరించడమే కాకుండా, తన ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను మరింత మెరుగుపరచడానికి విశాఖపట్నంలో ఒక కొత్త సి-కేబుల్‌పై కూడా పనిచేస్తోంది. ఈ వేగవంతమైన ఇంటర్నెట్ నెట్‌వర్క్‌లు, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి ప్రధాన దేశాలకు కంపెనీ ఏఐ హబ్ నేరుగా కనెక్షన్‌లను ఏర్పాటు చేసుకోవడానికి వీలు కల్పిస్తాయి.

గ్రీన్ ఎనర్జీతో ఏఐ డేటా సెంటర్ నివేదికల ప్రకారం, విశాఖపట్నంలో నిర్మిస్తున్న ఏఐ డేటా సెంటర్ హబ్ పూర్తిగా గ్రీన్ ఎనర్జీతో పనిచేయనుంది. ఈ 1 గిగావాట్ డేటా సెంటర్ ఎయిర్-కూల్డ్ టెక్నాలజీపై ఆధారపడి ఉంటుంది. అంతేకాకుండా, సాధారణంగా డేటా సెంటర్లు చాలా నీటిని వినియోగిస్తాయి, కానీ గూగుల్ ఈ సెంటర్‌లో నీటిని నియంత్రిత పద్ధతిలో ఉపయోగించాలని యోచిస్తోంది. దేశ పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని కంపెనీ తన డేటా సెంటర్‌ను ప్రారంభించాలని యోచిస్తోందని ఇది స్పష్టంగా సూచిస్తుంది.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కందికుంట



కదిరి (చైతన్యరథం): ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. శుక్రవారం కదిరి పట్టణం హిందూపురం రోడ్డులోని వాయిస్ ఆఫ్ సిటిజన్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చిన ప్రజలను ఎమ్మెల్యే నేరుగా కలిసి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమర్పించిన వినతులను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి సమస్యకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి, మెజారిటీ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. దీర్ఘకాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ... ప్రజల చెంతకే పాలనను తీసుకువెళ్లి, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. "ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాదు.. వాటికి పరిష్కారం చూపే వరకు బాధ్యతగా పనిచేయడమే నా విధానం. ప్రజాసేవే నా ప్రధాన లక్ష్యం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## తన సోదరులకు రాఖీ కట్టిన ఎమ్మెల్యే పరిటాల సునీత

- ●పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థకు రాఖీ కట్టిన సోదరి స్నేహలత
- ●తన జీవితంలో సోదరుల సహకారాన్ని మరువలేనన్న సునీత



రాప్తాడు (చైతన్యరథం): ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంట.. రక్షా బంధన్ సందడి కనిపించింది. అనంతపురంలోని తన నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి రాఖీ పౌర్ణమి ఘనంగా జరుపుకున్నారు. తన సోదరులు ధర్మవరపు బాలాజీ, మురళీతో పాటు ఇతర సోదరులకు ఎమ్మెల్యే సునీత రాఖీలు కట్టారు. మిఠాయిలు తినిపించి తన ప్రేమను చాటుకున్నారు. సోదరులు ఎమ్మెల్యే సునీత పాదాలకు నమస్కారం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే కార్యాలయ సిబ్బంది, నియోజకవర్గ ముఖ్య నాయకులు, అధికారులు, గన్‌మెన్లకు రాఖీ కట్టారు. బ్రహ్మకుమారీలు పరిటాల సునీత నివాసంలో అందరికీ రాఖీలు కట్టారు. మిఠాయిలు పంచి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ధర్మవరం టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ కు వారి సోదరి పరిటాల స్నేహలత రాఖీ కట్టారు. పరిటాల శ్రీరామ్ కుమారుడు జూనియర్ పరిటాల రవీంద్రకు తన సోదరి అమైరా రవీంద్ర రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక ఎమ్మెల్యేగా, గతంలో మంత్రిగా రాజకీయాల్లో రాణిస్తున్నానంటే వెనుక ఎంతో మంది అన్నదమ్ముల సహకారం ఉందన్నారు. నాకోసం పనిచేస్తున్న వారిని, నా వెంట నడుస్తున్న వారిని ఎప్పటికీ మరువలేనని అన్నారు..

## ధర్మవరం టీడీపీ కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

- ●పరిటాల శ్రీరామ్‌కు రాఖీ కట్టిన తెలుగు మహిళలు
- ●అక్కా, చెల్లెమ్మల ఆప్యాయతను మర్చిపోలేనన్న శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): ధర్మవరం నియోజకవర్గ అక్క, చెల్లెమ్మల ప్రేమ, ఆప్యాయతలను ఎప్పటికీ మర్చిపోలేనని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పరిటాల శ్రీరామ్ కు తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు, పట్టణానికి చెందిన పలు వర్గాల మహిళలు రాఖీలు కట్టారు. మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడంతో కార్యాలయంలో సందడి వాతావరణం కనిపించింది. శ్రీరామ్ ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ... తనకన్న చిన్న వయసు ఉన్న వారిని ఆశీర్వదించారు. తనకన్న పెద్ద వయసు ఉన్న వారు శ్రీరామ్‌ను ఆశీర్వదించారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి అక్క చెల్లెళ్లకు రక్షా బంధన్ సందర్భంగా శ్రీరామ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ వేళ ఇంత మంది మహిళల ప్రేమను చూడటం ఆనందంగా ఉందన్నారు. ధర్మవరం పట్టణంలో మహిళలకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని శ్రీరామ్ తెలిపారు.

## ఈనెల 30న మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి సతీమణి వర్ధంతి



పుట్టపర్తి (చైతన్యరథం): పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల, బాలాజీ విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు అమృతమూర్తి పల్లె ఉమామహేశ్వరరావు 8వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా ద్వారా వెల్లడించారు. రాప్తాడు మండలం ప్రసన్నాయన పంచాయతీలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఉన్న పల్లె ఉమా ఘాట్ వద్ద ఆగస్టు 30 ఆదివారం ఉదయం 10 గంటలకు పల్లె కుటుంబ సభ్యులు పల్లె ఉమాకి ముందుగా ఘన నివాళులు అర్పించనున్నారు. ఈ వర్ధంతి వేడుకలకు పుట్టపర్తి నియోజవర్గంలోని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు సంబంధించిన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులతోపాటు ముఖ్యంగా నియోజవర్గ ప్రజలు అనంతపురం జిల్లాలోని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పల్లె అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజవర్గ ప్రజలను కోరారు. ఇదే ఆహ్వానంగా భావించి పల్లె ఉమా వర్ధంతి వేడుకలకు ప్రజలు ,పల్లె అభిమానులు మరియు నియోజవర్గ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరుకావాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు.

## నేపాల్‌లో వరదల్లో పార్వతీపురం ఎన్నారై కుటుంబం గల్లంతు



పార్వతీపురం (చైతన్యరథం): నేపాల్ వరదల్లో పార్వతీపురం పట్టణానికి చెందిన ఓ ప్రవాసాంధ్ర కుటుంబం గల్లంతైంది. పట్టణంలోని పండా వీధికి చెందిన సుభాష్ చంద్ర సాహూకు ముగ్గురు కుమారులు. వారిలో పెద్ద కుమారుడు సంతోష్ కుమార్ సాహూ(47).. తన భార్య సురభి(43), కుమారుడు స్పందన్(18), కుమార్తె సైనా సాహూ (13)తో కలిసి 20 ఏళ్లుగా లండన్లో స్థిరపడ్డారు. ఇటీవల వారు లండన్ నుంచి నేపాల్ మీదుగా మానసరోవర్ యాత్రకు వెళ్లారు. ఓ వంతెనపై ప్రయాణిస్తుండగా వరద ప్రవాహం ఒక్కసారిగా ముంచెత్తడంతో వారి వాహనం గల్లంతు కాగా, వారి ఆచూకీ లభ్యం కాలేదు. నేపాల్ గైడ్ ద్వారా ఈ విషయం సంతోష్ బంధువులకు తెలిసింది. అతడి తల్లిదండ్రులు ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో రెండో కుమారుడు మురళీ సాహూ వద్ద ఉంటున్నారు. యాత్రకు వెళ్లిన తమ బిడ్డలు ఇలా ప్రకృతి విపత్తులో చిక్కుకోవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. ఈ వార్తతో బంధుమిత్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.





# చూపునిద్దాం... వెలుగులు నింపుదాం

## మిచిగన్‌లో శంకర నేత్రాలయ '5కే వాక్' విజయవంతం

**ఉత్సాహంగా పాల్గొన్న కమ్యూనిటీ సభ్యులు, వలంటీర్లు... దృష్టి సంరక్షణపై ప్రత్యేక అవగాహన**

**మిచిగన్ (అమెరికా):** శంకర నేత్రాలయ డెట్రాయిట్ చాప్టర్ ఆధ్వర్యంలో మిచిగన్‌లో నిర్వహించిన వార్షిక 5కే వాక్ విజయవంతమైంది. ఇందులో కమ్యూనిటీ సభ్యులు, కుటుంబాలు, చిన్నారులు, వలంటీర్లు, స్పాన్సర్లు, శంకర నేత్రాలయ సేవలకు మద్దతు ఇచ్చే అనేక మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కంటి ఆరోగ్యం, దృష్టి సంరక్షణపై అవగాహన పెంచడంతో పాటు అవసరమైన వారికి నాణ్యమైన నేత్ర వైద్య సేవలు అందించేందుకు శంకర నేత్రాలయ చేపడుతున్న సేవలకు మద్దతు ఇవ్వడం ప్రధాన లక్ష్యంగా ఇది సాగింది. ఈ 5కే వాక్ ఒక నడక కార్యక్రమంగా మాత్రమే కాకుండా శంకర నేత్రాలయ లక్ష్యాలు, సేవలు, సామాజిక బాధ్యత గురించి భారతీయ-అమెరికన్ సమాజంలో అవగాహన పెంచే ఒక మంచి వేదికగా నిలిచింది.



విజేతలకు మెడల్స్ అందజేయడంతో పాటు కార్యక్రమ విజయానికి సహకరించిన వలంటీర్లు, స్పాన్సర్లను సత్కరించి వారి సేవలను అభినందించారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో శంకర నేత్రాలయ డెట్రాయిట్ చాప్టర్ బృందం ఎంతో కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా ప్రతిమ కొడాలి, రమణ ముదిగంటి, విజయ్ పెరుమాళ్ళ, రవి కవుతరపు, వెంకట్ గోటూర్, త్రిపురసుందరి భాగవతులతో పాటు వలంటీర్లు (సాయి గోపిసెట్టి, శిరీషా ఉప్పలపాటి, రజని బేతిన, అనిత బొమ్మనవేని) అంకితభావంతో చేసిన కృషి ప్రశంసనీయం. వారి సమన్వయం, ముందస్తు ప్రణాళికతో పాటు అధ్యక్షులు బాల రెడ్డి ఇందుర్తి, నాయకత్వ బృందం అందించిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం ఈ కార్యక్రమానికి ఎంతో బలాన్నిచ్చాయి. ప్రతి చిన్న సహకారం కూడా ఒకరి జీవితంలో వెలుగులు నింపగలదని, మెరుగైన దృష్టిని అందించగలదని చాటిచెప్పిన ఈ వేడుక విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ డెట్రాయిట్ చాప్టర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.



# గ్లోబల్ యూత్ ఐకాన్

- తొమ్మిదేళ్లకే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేర్చుకుని 16 ఏళ్లకే స్టార్టప్ కంపెనీ అధినేతగా మారి...
- పాకెట్ మనీ అడిగే వయసులో తండ్రికే నెలకు రూ.2లక్షల జీతం ఇస్తున్న రౌల్ జాన్ అజు
- ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ మెప్పు పొందిన భారతీయ కుర్రాడు

*కేరళంలోని పతనంతిట్టకు చెందిన 16 ఏళ్ల రౌల్ జాన్ అజు కథ భారత్‌లోనే కాక అంతర్జాతీయంగా తీవ్ర ఆసక్తి రేకెత్తిస్తోంది. ప్రస్తుతం కొచ్చిన్ నార్త్ ఎడపల్లి పాఠశాలలో 12వ తరగతి (కామర్స్) చదువుతున్న ఈ కుర్రాడు.. ఈ వయసులోనే ఏఐ బోధకుడిగా, డెవలపర్‌గా, 15 మందికి ఉపాధి కల్పించే యజమానిగా అవతరించాడు. ఇంటర్ పూర్తి చేయకముందే ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌ను కలవడం రౌల్ ప్రత్యేకత.*



**పతనంతిట్ట (కేరళం):** ఏ ప్రత్యేక కోచింగ్ లేకుండా కేవలం తనలోని జిజ్ఞాస, చేతిలోని ఫోన్ సాయంతో తొమ్మిదేళ్ల వయసులోనే ఏఐ సాంకేతికతను నేర్చుకోవడం ప్రారంభించాడు రౌల్. తండ్రికి అడోబ్ సంస్థలో ఉద్యోగం రావడం, అందులోని ఉచిత ప్రీమియం టూల్స్ లభించడంతో 12 ఏళ్లకే 'మీబోట్' అనే మొదటి రోబోను సృష్టించాడు. ఇప్పటివరకు 15కి పైగా ఏఐ టూల్స్ అభివృద్ధి చేసిన రౌల్... కేరళం, దుబాయ్ ప్రభుత్వాలకు సేవల్లో ఏఐ వినియోగంపై సలహాదారుగా వ్యవహరించాడు. సోషల్ మీడియాలో 'రౌల్ ది రాక్‌స్టార్' పేరుతో ఈ యువకుడికి 5లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు.

అమెజాన్, అడోబ్, విప్రో, ఐబీఎం వంటి ప్రపంచ దిగ్గజ కార్పొరేట్ కంపెనీల్లో పనిచేసిన అనుభవం ఉన్న తన తండ్రి అజూ జోసెఫ్‌ను రౌల్ తన స్టార్టప్‌లోనే ఉద్యోగిగా చేర్చుకుని నెలకు రూ.2 లక్షల వేతనం ఇస్తున్నాడు. "ఫోన్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పొందగలను కానీ నాన్నకున్న దశాబ్దాల కార్పొరేట్ అనుభవాన్ని పొందలేను. నాన్న అనుభవం నా కంపెనీ మార్కెటింగ్‌కు ఎంతో ఉపకరిస్తుంది" అని స్పష్టం చేశాడు.

### థింక్‌క్రాఫ్ట్ అకాడమీ ద్వారా ఉచిత శిక్షణ

రౌల్ నెలకొల్పిన 'AI టెక్నాలజీస్' ద్వారా నడుస్తున్న 'థింక్‌క్రాఫ్ట్ అకాడమీ'లో ఐఐటీ, ఐఐఎం, విదేశీ యూనివర్సిటీ విద్యార్థులు మొబైల్ గేమ్‌లా చాలా సులభంగా ఏఐ కోర్సులు నేర్చుకుంటున్నారు. ఈ అకాడమీ ద్వారా ఇప్పటివరకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించాడు.

### ఆపదలో ఆదుకునే ఏఐ టూల్స్

ఆపదలో ఉన్నప్పుడు సంబంధిత చట్టాలు, ఏం చేయాలో మార్గదర్శనం చేస్తూ న్యాయవాదులకు కేసు గెలిచే వ్యూహాలను సూచించే RESQ AIతో పాటు MeBot, ZapGap, Investo AI, FeedFye వంటి పలు విప్లవాత్మక ఏఐ పరికరాలను రౌల్ వికసింపజేశాడు.

### అంతర్జాతీయ గుర్తింపు

ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన 'ఇండియా ఏఐ సమ్మిట్-2026' లో యూఎన్ డిజిటల్ ప్రత్యేక ప్రతినిధి అమన్‌దీప్ గిల్, ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ ప్రశంసలు పొందాడు. అలాగే HP సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'వరల్డ్ ఎడ్యుకేషన్ మెడల్స్ 2025' గ్లోబల్ ఫైనలిస్టులలో రౌల్ ఒకడిగా నిలిచాడు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటే సాధించలేనిది లేదని నిరూపిస్తున్న కేరళం కుర్రాడి ప్రయాణం దేశానికే గర్వకారణం.



# చైతన్యరథం

**సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు**



## ప్రవాసాంధ్ర @ 200 days



**ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రుల కోసం మన కుటుంబ పెద్ద శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి మార్గదర్శకత్వంలో తెలుగు పత్రికా రంగంలోనే తొలిసారిగా ప్రవాసాంధ్ర పేజీని ప్రారంభించి నేటికి 200 రోజులు విజయవంతంగా పూర్తయ్యింది. అందరి సహకారంతో ప్రవాసాంధ్రులకు సంబంధించి సకల సమాచారాన్ని నిరాటంకంగా, నిత్య నూతనంగా కేడర్‌కు అందిస్తున్నాము. ప్రవాసాంధ్రను మరింత సమాచారయుతంగా తీసుకురావడానికి ప్రతి ఒక్క ఎన్‌ఆర్‌ఐ టీడీపీ సోదరుడు తమ వంతు సహకారాన్ని అందించాల్సిందిగా కోరుతున్నాము. ప్రపంచవ్యాప్తంగా వున్న తెలుగువారందరికీ చైతన్యరథం ప్రవాసాంధ్ర శుభాభినందనలు.**

- చైతన్యరథం ప్రవాసాంధ్ర టీమ్

# ఢిల్లీ, బిలాస్‌పూర్ విమానానికి తృటితో తప్పిన ప్రమాదం



ఢిల్లీ బిలాస్‌పూర్ అలయన్స్ విమానానికి శుక్రవారం తృటిలో ప్రమాదం తప్పింది. ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ల్యాండ్ అవుతున్న సమయంలో టైర్ పేలింది. పైలట్ చాకుచక్యంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. ఈ సమయంలో విమానంలో 41 మంది ఉన్నారని ఎయిర్ పోర్ట్ అధికారులు వెల్లడించారు. వారిలో 37 మంది ప్రయాణికులు కాగా.. నలుగురు సిబ్బంది ఉన్నారని వివరించారు. విమానంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదని తెలిపారు. ఈ ఘటన కారణంగా బిలాస్‌పూర్ నుంచి ఢిల్లీ వెళ్లవలసిన విమాన సర్వీస్‌ను రద్దు చేసినట్లు ఎయిర్ పోర్ట్ అధికారులు వివరించారు.

# తమిళనాడులో మద్యం అమ్మకాల డిజిటలైజేషన్






తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ తీసుకుంటున్న నిర్ణయాలు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. తనదైన పాలనతో విజయ్ ప్రజల్లోకి దూసుకెళు _న్నాడు. విద్య, వైద్యం, పరిశ్రమల విషయంలో ఇప్పటికే అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న విజయ్ సర్కార్.. మద్యం షాపుల విషయంలో సరికొత్త ప్రయోగానికి సిద్ధమైంది. మద్యం ఆర్డర్లకు డిజిటల్ టచ్ ఇచ్చేందుకు సిద్ధమైంది. తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం విక్రయించే సంస్థ టాస్మాక్ కీలక మార్పులు తీసుకురానుంది. మద్యం స్టాక్ ఆర్డర్లను నమోదు చేసేందుకు డిజిటల్ విధానాన్ని తీసుకురానుంది. సెప్టెంబర్ 1 నుంచి ఈ విధానాన్ని అమలు చేసేందుకు టాస్మాక్ సిద్ధమైంది. పేపర్ పద్ధతికి స్వస్తి పలికి, డిజిటల్ విధానం ద్వారా పరిమితులకు లోబడి ఆర్డర్లు తీసుకునేలా చర్యలు చేపట్టింది. కొత్త విధానంలో భాగంగా మద్యం దుకాణాల నిర్వాహకులు తమ వద్ద ఉండే ప్రత్యేక హ్యాండ్‌హెల్డ్ పరికరాల ద్వారానే స్టాక్ వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. స్థానిక అమ్మకాలు, డిమాండ్‌కు అనుగుణంగా వినియోగదారులకు కావలసిన బ్రాండ్ల, ఇతర వివరాలను తెలుసుకునేందుకు ఈ మార్పులు చేశామని ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. మద్యం దుకాణాల సూపర్ వైజర్లు.. తమ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ నమోదు చేస్తేనే ఆర్డర్ ఓకే అవుతుంది. డిజిటల్ విధానంలో ఖరారైన ఇండెంట్ నేరుగా స్థానిక మద్యం డిపోలకు చేరుతుంది. నమోదు చేసిన వివరాలకు పూర్తి బాధ్యత షాపు సూపర్‌వైజర్లదేనని అధికారులు స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1న ప్రారంభం కానున్న ఈ వ్యవస్థ పనితీరును పర్యవేక్షించేందుకు, టాస్మాక్ సంస్థ ఒక పైలట్ దశను నిర్వహిస్తోంది. ఈ దశలో జిల్లా మేనేజర్లు సంతకం చేసిన ప్రింటెడ్ కాపీలను ప్రాసెస్ చేస్తున్నారు.



# నేపాల్ వరదల్లో 420 మంది గల్లంతు

## కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడి

నేపాల్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల నుంచి 21 మంది భారతీయులు సురక్షితంగా దేశ రాజధాని ఢిల్లీ చేరుకున్నారని కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. వీరంతా వారి స్వస్థలం తమిళనాడు చేరుకున్నారని వివరించారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ, నేపాల్‌లోని త్రిశూలి హైడ్రో పవర్ ప్రాజెక్టులో పని చేస్తున్న 63 మంది భారతీయులను కూడా రక్షించారని తెలిపారు. అయితే నేపాల్ వరదలకు 320 మంది భారతీయులు, 100 మంది ఎన్నారైలు గల్లంతయ్యారని చెప్పారు. కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లి వీరంతా గల్లంతయ్యారని పేర్కొన్నారు.

అయితే చైనా వైపు టిబేట్‌లో 400 మంది భారతీయులు సురక్షితంగా ఉన్నారని అన్నారు. వారందరితో భారత రాయబార కార్యాలయం సంబంధాలు కలిగి ఉందని తెలిపారు. త్వరలో వారందరూ భారత్‌కు తిరిగి వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చెప్పారు.

# వరద ఉధృతితో నేపాల్లో మరణమృదంగం

నేపాల్ టిబెట్ సరిహద్దు వద్ద వరదల్లో పడి 552 మంది మరణించారు. 547 మంది మృతుల వివరాలను నేపాల్ ప్రకటించగా మరో ఐదు మరణాల గురించి చైనా మీడియా వెల్లడించింది. ఈ ప్రమాదంలో 1400 మందికి పైగా గల్లంతయ్యారు. వీరిలో 178 మంది భారతీయులు సహా 644 మంది వివరాలను నేపాల్ పోలీసులు వెల్లడించారు. గల్లంతైన వారిలో ఇతర దేశాల వారు కూడా ఉన్నారు. వీరి జాబితాను తాజాగా విడుదల చేశారు. అయితే, నేపాల్‌లో సుమారు 320 మంది భారతీయులు గల్లంతైనట్టు విదేశాంగ శాఖ తాజాగా తెలిపింది. మరో వందమంది భారత సంతతి వారి ఆచూకీ కూడా తెలియలేదని తెలిపింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ విషయాలను వెల్లడించారు. తమిళనాడుకు చెందిన 21 మంది వరదప్రభావిత ప్రాంతాల నుంచి స్వదేశానికి చేరుకున్నారని కూడా చెప్పారు. త్రిశూలీ పవర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 63 మంది భారతీయులు సురక్షితంగానే ఉన్నారని కూడా రణధీర్ జైస్వాల్ తెలిపారు.



# కోడిపందేల నిర్వహణ చట్టవిరుద్ధం

## తంజావూరు కలెక్టర్ రివిజన్ పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు



కోడిపందేలపై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ పందేలు నిర్వహించడం చట్టపరిధిలో పూర్తిగా నిషేధమని మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ స్పష్టం చేసింది. గతంలో అనుమతులిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు చట్టపరంగా చెల్లవని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ వ్యాఖ్యానించారు. కోడిపందేల నిర్వహణ పౌరుల ప్రాథమిక హక్కు కాదని తేల్చిచెప్పారు. జంతు హింస నిరోధక చట్టం 1960 ప్రకారం కోడిపందేలు తీవ్ర నేరమని జస్టిస్ జీఆర్ స్వామినాథన్ అభిప్రాయపడ్డారు. 'రిట్ ఆఫ్ మాండమస్' కింద అనుమతులు జారీ చేయలేమని తేల్చిచెప్పారు. కోడిపందేలకు 'సంస్కృతి' హోదా ఇవ్వలేమని పేర్కొన్నారు. సినిమాలు, ఆచారాల్లో ప్రసిద్ధి చెందినంత మాత్రాన ఈ పందేలను సంస్కృతిక క్రీడగా గుర్తించలేమని తెలిపారు. జల్లికట్టు తరహాలో ప్రత్యేక చట్టసవరణ లేనంతవరకు మినహాయింపులు ఇవ్వలేమని స్పష్టం చేశారు. కత్తులు కట్టకపోయినా పందేలు నేరమేనని చెప్పుకొచ్చారు. కత్తులు లేవనే సాకుతో ఈ పందేలకు అనుమతి కోరిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపారు. జంతు సంక్షేమ చట్టంలో 'పక్షులు' కూడా భాగమేనని స్పష్టం చేశారు. జల్లికట్టు లాగా ప్రత్యేక చట్టసవరణ తీసుకువస్తేనే మినహాయింపు దక్కుతుందని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ స్పష్టం చేశారు. గతంలో కోడిపందేలకు అనుమతిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు చట్టవిరుద్ధమని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ వ్యాఖ్యానించారు. గత తీర్పులను భవిష్యత్తు కేసుల్లో నిదర్శనంగా పరిగణించరాదని తెలిపారు. ఆయా షరతులతో కోడిపందేలకు అనుమతి ఇచ్చిన పాత ఉత్తర్వులపై రివ్యూ పిటిషన్‌లో కీలక తీర్పు వెల్లడించారు. కత్తులు కట్టకుండా నిర్వహించినా కోడిపందేలకు చట్టబద్ధత లేదని స్పష్టం చేశారు. పక్షులకు గాయాలు కాకుండా చూడాలనే షరతులతో ఇచ్చిన పాత అనుమతులు కూడా చట్టానికి విరుద్ధమేనని తెలిపారు. జంతు హింస నిరోధక చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించి ఈ పందేలకు అనుమతి ఇవ్వలేమని అన్నారు. కోడిపందేలకు అనుమతి ఇచ్చిన గత డివిజన్ బెంచ్ ఉత్తర్వులు 'పూర్తిగా అనవసరం' అని వ్యాఖ్యానించారు. తంజావూరు జిల్లా కలెక్టర్ దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌కు మద్రాస్ హైకోర్టు అనుకూల తీర్పు ఇచ్చింది.



# మా నాన్నను చంపాలని చూస్తున్నారు!

## పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కొడుకులు సులేమాన్, ఖాసీంలు సంచలన వ్యాఖ్యలు

తమ తండ్రిని చంపేందుకు పాకిస్థాన్ ప్రభుత్వం యత్నిస్తోందంటూ ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కొడుకులు సులేమాన్, ఖాసీంలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లండ్, పాకిస్థాన్ జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లార్డ్స్ మైదానంలో ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైఖేల్ ఆథర్టన్.. ఇమ్రాన్ కుమారులను ఇంటర్వ్యూ చేశాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అభ్యంతరాలను సైతం లెక్కచేయకుండా ఓ స్పోర్ట్స్ ఛానల్ ఈ ఇంటర్వ్యూను ప్రసారం చేసింది. దీంతో ఇమ్రాన్ కుమారులు చేసిన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఇంటర్వ్యూలో ఖాసీం మాట్లాడుతూ, తన తండ్రి ఆరోగ్యం, జైలు పరిస్థితుల గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ ప్రభుత్వం తన తండ్రిని జైల్లోనే అంతం చేయాలని చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశాడు. పాకిస్థాన్‌లో ఇప్పటికే పలువురు రాజకీయ ఖైదీలు జైళ్లలో మరణించారని, తన తండ్రికి కూడా అదే గతి పట్టించాలని చూస్తున్నారని ఆరోపించాడు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా తన తండ్రిపై పాక్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఖాసీం మండిపడ్డాడు. తన తండ్రిని గతంలో కంటే దారుణమైన పరిస్థితుల్లో ఉంచారని, రోజులో 23 గంటలకు పైగా ఒంటరిగా సెల్‌లో నిర్బంధించి మానసికంగా వేధించారని ఖాసీం వెల్లడించాడు. తన కుటుంబ సభ్యులతో మాట్లాడిన తర్వాత జైలు పరిస్థితులు మరింత దిగజారినట్లు ఇమ్రాన్ ఖాన్ చెప్పారని ఖాసీం గుర్తు చేశాడు. మొత్తంగా ఈ ఇంటర్వ్యూ ద్వారా ఇమ్రాన్ కుమారులు పాక్ ప్రభుత్వ తీరును అంతర్జాతీయ వేదికపై ఎండగట్టారు. దీంతో ఇమ్రాన్ అంశం ప్రస్తుతం ప్రపంచ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## భారత్, అమెరికా రక్షణ రంగంలో

# మరో ముందడుగు



భారత్, అమెరికా రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. యుఎస్ నుంచి 'జావెలిన్' యాంటీ ట్యాంక్ క్షిపణుల కొనుగోలుకు ఇరు దేశాల అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు అమెరికా ఫారిన్ మిలిటరీ సేల్స్ ప్రక్రియ ద్వారా లెటర్ ఆఫ్ ఆఫర్ అండ్ యాక్సెప్టెన్స్‌పై భారత అధికారులు సంతకం చేశారు. 'జావెలిన్' డీల్‌తో ఇరుదేశాల మధ్య సరికొత్త అధ్యాయం మొదలైందని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. భారత్‌లో జావెలిన్ క్షిపణుల సంయుక్త ఉత్పత్తికి మార్గం సుగమం అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. క్షిపణులను ప్రయోగించిన తర్వాత మళ్లీ గైడ్ చేయక్కర్లేని 'ఫైర్ అండ్ ఫర్గెట్' ఆటోమేటిక్ టెక్నాలజీతో జావెలిన్ మిస్సైళ్లు పనిచేస్తాయని వివరించారు. శత్రు దేశాల ట్యాంకులు, బంకర్లకు చెక్ పెట్టేలా భయానక 'ఫైర్ అండ్ ఫర్గెట్' టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందని చెప్పుకొచ్చారు. చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో శత్రువుల ట్యాంకులు, బంకర్లు, సాయుధ వాహనాలను ధ్వంసం చేయడంలో ఈ ఆయుధాలు కీలక పాత్ర పోషిస్తాయని అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు.



# చైనాలో భూకంపం

చైనాలో భూకంపం చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం దక్షిణ చైనా, సిచువాన్ ప్రావిన్స్‌లోని లాంగ్‌చాంగ్ సిటీలో భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 5.1గా నమోదైంది. ఈ విషయాన్ని చైనా ఎర్త్‌క్వాక్ నెట్‌వర్క్స్ సెంటర్ అధికారికంగా వెల్లడించింది. లాంగ్‌చాంగ్ సిటీలో భూమికి 13 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది.

### నేపాల్‌లోనూ ప్రకంపనలు

నేపాల్‌లో గురువారం రాత్రి భూకంపం చోటుచేసుకుంది.

### రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 5.1 సీఎంగా నమోదు

రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.2గా నమోదైంది. సిక్కింలోని యుక్సామ్‌కు పశ్చిమ–వాయువ్యంగా 24 కిలోమీటర్ల దూరంలో భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంప కేంద్రం నేపాల్ సరిహద్దులకు, రాజధాని ఖాట్మండుకు 616 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో.. పర్వత ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీనితో అక్కడి ప్రజలు భయాందోళనలకు గురై పరుగులు తీశారు.

## కృత్రిమ సరస్సుతో నేపాల్‌ను వెంటాడుతున్న వరద ముప్పు



నేపాల్‌లో మరోసారి వరదలు వచ్చే అవకాశం ఉందని నేపాల్ పోలీస్ హెడ్ క్వాటర్స్ తెలిపింది. సహాయక చర్యల్లో పాల్గొన్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని హెచ్చరించింది. ఈ మేరకు నేపాల్ పోలీస్ హెడ్ క్వాటర్స్ శుక్రవారం ఉదయం ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'టిబెటన్ వైపు ఓ వాటర్ డ్యామ్ బద్ధలైందని సమాచారం అందింది. సహాయక చర్యల్లో పాల్గొన్న భద్రతా సిబ్బంది, రెస్క్యూ సిబ్బంది, సాధారణ ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి' అని పేర్కొంది. బుధవారం వచ్చిన వరదల కారణంగా పెద్ద ఎత్తున కొండచరియలు విరిగి చోచెన్ ఖోలా, పురేపు త్సాంగ్పో నదుల సంగమ ప్రాంతంలో అడ్డంగా పడ్డాయి. నదుల ప్రవాహం ఆగిపోవడంతో అక్కడ ఒక కృత్రిమ సరస్సు ఏర్పడింది. అందులో దాదాపు 20 లక్షల క్యూబిక్ మీటర్ల నీరు చేరింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల సరస్సులో నీటి మట్టం మరింత పెరిగింది. సరస్సు పెద్ద ఎత్తున పొంగిపొర్లుతోంది. సరస్సుకు అడ్డుపడ్డ కొండచరియలు నీటి ఉద్ధృతికి ఏ క్షణమైనా బద్ధలు అయ్యే అవకాశం ఉంది. మళ్లీ భారీ వరదలు వచ్చే అవకాశం ఉంది.





## అమెరికాలో తెలుగు యువతి నిఖిత హత్య కేసు

### నిందితుడు అర్జున్ శర్మ ఆగ్రాలో అరెస్టు
### ఢిల్లీ పటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచిన పోలీసులు
### యూఎస్‌కు అప్పగించే ప్రక్రియ ప్రారంభం

అమెరికాలో జరిగిన తెలంగాణ యువతి నిఖిత గొడిశాల (27) దారుణ హత్య కేసులో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడైన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అర్జున్ శర్మను ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రాలోని ఒక అపార్ట్‌మెంట్‌లో తెలంగాణ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం అతడిని ఢిల్లీలోని పటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అమెరికా అధికారుల అభ్యర్థన మేరకు అర్జున్‌ను ఆ దేశానికి అప్పగించే ప్రక్రియను ప్రారంభించినట్టు హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు.

హైదరాబాద్‌లోని లాలాగూడ విజయపురి కాలనీకి చెందిన ఆనంద్ కుమార్ కుమార్తె నిఖిత ఉన్నత చదువు నిమిత్తం నాలుగేళ్ల క్రితం అమెరికా వెళ్లింది. అక్కడ ఎంఎస్ పూర్తి చేసి మేరీల్యాండ్‌లోని ఎల్లికాట్ సిటీలో ఉద్యోగం చేస్తోంది. కాగా ఈ ఏడాది జనవరి 2న నిఖిత కనిపించట్లేదంటూ ఆమె మాజీ రూమ్‌మేట్ అర్జున్ శర్మ అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనుమానం వచ్చిన అమెరికా పోలీసులు జనవరి 3న అర్జున్ శర్మ అపార్ట్‌మెంట్‌ను పరిశీలించగా నిఖిత మృతదేహం తీవ్రంగా కుళ్లిపోయిన స్థితిలో లభ్యమైంది. ఆమె శరీరంపై తీవ్రమైన కత్తిపోట్లు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. గతేడాది డిసెంబరు 31నే ఆమె హత్య జరిగినట్టు ప్రాథమికంగా నిర్ధారించి భారత్‌లోని నిఖిత కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. పోలీసులు శర్మపై ఫస్ట్–డిగ్రీ, సెకండ్–డిగ్రీ హత్యారోపణలతో అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. నిందితుడు అర్జున్ దేశం విడిచి పారిపోయినట్టు గుర్తించిన అమెరికా పోలీసులు భారత అధికారులను సంప్రదించారు. కాగా తన కుమార్తె వద్ద అర్జున్ శర్మ పెద్ద మొత్తంలో అప్పు చేశాడని, ఆ డబ్బులు తిరిగి ఇవ్వమని నిఖిత నిలదీసినందుకే ఆమెను హత్య చేశాడని తండ్రి ఆనంద్ ఆరోపించారు. దీనిపై లాలాగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా... తెలంగాణ పోలీసులు నిందితుడిపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలతో నిందితుడు ఆగ్రాలో ఉన్నట్టు తెలుసుకున్న పోలీసులు అక్కడ దాడి చేసి అరెస్టు చేశారు. అమెరికా విడుదల చేసిన నాన్–బెయిలబుల్ వారెంట్ ఆధారంగా నిందితుడిని కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా ఢిల్లీ కోర్టులో హాజరుపరిచి అమెరికా చట్టాల ప్రకారం అప్పగించేందుకు చర్యలు వేగవంతం చేశారు.

# ఆసియా క్రీడల్లో ఆడేది ఆ జట్టే

## పుకార్లకు చెక్ పెట్టిన బీసీసీఐ, అయినా ఏర్పాట్లపై అసంతృప్తి




జపాన్‌లో జరగనున్న ఆసియా క్రీడల్లో భారత క్రికెట్ జట్టు 'బి' టీమ్‌తో బరిలోకి దిగనుందన్న వార్తలకు బీసీసీఐ చెక్ పెట్టింది. ఐచి, నగోయాలో క్రికెటర్ల కోసం చేసిన ఏర్పాట్లపై ఆందోళనలు ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ.. ఈ కారణంగా ద్వితీయ శ్రేణి జట్టును పంపే ఆలోచన లేదని బీసీసీఐ వర్గాలు స్పష్టం చేసినట్లు సమాచారం. సెప్టెంబర్ 24 నుంచి ఆసియా క్రీడలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. జపాన్‌లోని క్రికెట్ వేదికలు, ఆటగాళ్లకు కల్పిస్తున్న సౌకర్యాలపై బీసీసీఐ, ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. పరిస్థితులను పరిశీలించేందుకు బీసీసీఐ ఓ పరిశీలకుడిని పంపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఏర్పాట్లు ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే ఆసియా క్రీడలకు 'బి' టీమ్‌ను పంపే అంశాన్ని పరిశీలించవచ్చని బీసీసీఐ వర్గాలు చెప్పినట్లు ఓ వార్త కథనం వెల్లడించింది. దీంతో ఈ పుకార్లు జోరందుకున్నాయి. తాజాగా పరిణామంతో ఈ వార్తలకు చెక్ పడినట్లు అయింది.

### టెంట్లలో డ్రెస్సింగ్ రూమ్‌లు..

ఆసియా క్రీడల క్రికెట్ వేదిక వద్ద డ్రెస్సింగ్ రూమ్‌లను టెంట్లలో ఏర్పాటు చేశారని.. వాటి నుంచి వాష్‌రూమ్‌లు సుమారు 500 మీటర్ల దూరంలో ఉన్నాయని బీసీసీఐ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. అంతేకాకుండా ఆటగాళ్లకు కేటాయించిన హోటల్ గదులు కూడా చాలా చిన్నగా ఉన్నాయని బోర్డు ఆందోళన వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ అంశాలను ఏసీసీ సమావేశంలో జపాన్ ఒలింపిక్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. 2023లో చైనాలోని హాంగ్‌జౌలో జరిగిన ఆసియా క్రీడల్లో భారత పురుషుల క్రికెట్ జట్టు స్వర్ణ పతకం సాధించింది. ఫైనల్ వర్షం కారణంగా రద్దవడంతో మెరుగైన సీడింగ్ ఆధారంగా భారత్‌ను విజేతగా ప్రకటించారు. ఈసారి కూడా బీసీసీఐ పూర్తి స్థాయి జట్టును ప్రకటించింది. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా, తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ వంటి స్టార్ పేసర్లతో పాటు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, వైభవ్ సూర్యవంశీ, తిలక్ వర్మ వంటి బ్యాటర్లు జట్టులో ఉన్నారు.



# అండర్-19 జట్టులో ద్రవిడ్, సెహ్వాగ్ కుమారులు

ఆస్ట్రేలియా కుర్రాళ్లతో జరిగే వన్డే, మల్టీడే మ్యాచ్‌ల కోసం సెలెక్టర్లు రెండు జట్లను ప్రకటించారు. ఇందులో వచ్చే నెల 18, 21, 23 తేదీల్లో జరిగే వన్డేల కోసం వీరేంద్ర సెహ్వాగ్ కుమారుడు ఆర్యవీర్‌కు తొలిసారి చోటు కల్పించారు. అలాగే రాహుల్ ద్రవిడ్ కుమారుడు అన్వయ్ తన స్థానాన్ని నిలబెట్టుకొన్నాడు. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేటకు చెందిన స్పిన్నర్ ఊట్కూరి యశ్‌వీర్ గౌడ్ కూడా తన చోటు కాపాడుకున్నాడు. వన్డేలకు లక్ష్య రాయ్‌చందానీ, మల్టీడే మ్యాచ్‌లకు యష్‌బర్ధన్ చౌహాన్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు.

# అజింక్య రహానేకు అరుదైన గౌరవం

ఇటీవలే టీమిండియా మాజీ క్రికెటర్ అజింక్య రహానే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఇది ఇలా ఉంటే.. తాజాగా అజింక్య రహానేకు ఓ గొప్ప గౌరవం దక్కింది. ఆయన పేరిట ఓ స్కాలర్‌షిప్ రానుంది. గురువారం ముంబై అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సభ్యులు చర్చించారు. బీసీసీఐతో ఒప్పందం లేని ఎంసీఏ పురుష, మహిళా క్రికెటర్లకు వార్షిక కాంట్రాక్ట్ ఇవ్వాలని కౌన్సిల్ నిర్ణయించింది. అలాగే రహానే పేరిట అర్హులైన ఆటగాళ్లకు స్కాలర్‌షిప్‌ను ఇవ్వనుంది. క్షేత్ర స్థాయిలో యువ క్రికెటర్లకు ప్రోత్సాహం అందించేందుకు ఈ స్కాలర్‌షిప్ ఫండ్‌ను ఏర్పాటు చేసింది. ముంబై జట్టుకు రహానే కెప్టెన్‌గా రంజీ ట్రోఫీలను అందించిన చరిత్ర ఉంది. అతడి సేవలకు గుర్తుగా ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌కు రహానే పేరు పెట్టినట్లు ముంబై క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అజింక్య నాయక్ తెలిపారు. దీనికి ఎంసీఏ మాజీ ప్రెసిడెంట్ శరద్ పవార్ కూడా కొంత ఫండ్‌ను అందించనున్నారు. ముంబై క్రికెట్ అసోసియేషన్ తరపున 22 మంది క్రికెటర్లకు వార్షిక కాంట్రాక్ట్‌లు దక్కాయి. ఇందులో 14 మంది పురుషులు, 8 మంది మహిళా క్రికెటర్లు ఉన్నారు. గ్రేడ్ – ఏలో రూ. 12 లక్షలు, గ్రేడ్–బి ఆటగాళ్లకు రూ.8 లక్షలు, గ్రేడ్–సిలో ఉన్న వారికి రూ.6 లక్షలు అందనుంది.

# కీరన్ పొలార్డ్ సరికొత్త రికార్డు



టీ20 క్రికెట్ చరిత్రలో వెస్టిండీస్ మాజీ ఆల్ రౌండర్ కీరన్ పొలార్డ్ సరికొత్త రికార్డును సృష్టించాడు. టీ20 ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్ నమోదు చేసిన 14,890 పరుగుల రికార్డును పొలార్డ్ అధిగమించాడు. దీంతో తాను కోల్పోయిన అగ్రస్థానాన్నితిరిగి కైవసం చేసుకున్నాడు. ఈ ఏడాది ప్రారంభంలో క్రిస్ గేల్ పేరిట ఉన్న అత్యధిక పరుగుల రికార్డును పొలార్డ్ బ్రేక్ చేసినప్పటికీ, ఆగస్టులో బట్లర్ ఆ స్థానాన్ని దక్కించుకున్నాడు. అయితే, కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా సెయింట్ లూసియా కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ తరఫున బరిలోకి దిగిన పొలార్డ్ కేవలం 26 బంతుల్లోనే 65 పరుగులు బాది.. అత్యధిక పరుగుల రికార్డును తిరిగి తన పేరు మీద లిఖించుకున్నాడు. మరోవైపు, ఈ మ్యాచ్‌లో సెయింట్ లూసియా కింగ్స్ అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనతో విజయం సాధించింది. ట్రిన్‌బాగో నైట్ రైడర్స్‌పై 36 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి.. పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన సెయింట్ లూసియా కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 211 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ టోర్నీలో ఆ జట్టు 200లకు పైగా పరుగులు చేయడం ఇది రెండోసారి. పొలార్డ్ వ్యక్తిగతంగా అద్భుతమైన మైలురాయిని అందుకున్నప్పటికీ, అతడి జట్టుకు మాత్రం విజయం దక్కలేదు.



# నాకు నిజంగా బాధగా ఉంది

## కుల్‌దీప్‌ను పక్కన పెట్టడంపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అసంతృప్తి

శ్రీలంకతో రెండో టెస్టులో టీమిండియా స్టార్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను పక్కన పెట్టడంపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. కుల్‌దీప్‌కు వరుసగా అవకాశాలు ఇవ్వకపోవడం అతడి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తోందని అభిప్రాయపడ్డాడు. ఇలాంటి పరిస్థితుల్లో అతడి స్థానంలో సారాంశ్ జైన్‌ను ఆడించడాన్ని అశ్విన్ ప్రశ్నించాడు. ఈ మేరకు అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో సంచలన వ్యాఖ్యలు చేశాడు. 'చాలామంది కుల్‌దీప్ యాదవ్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారు. మరికొందరు 'గత మ్యాచ్‌లో అతడు ఏం చేశాడు?' అని ప్రశ్నిస్తున్నారు. ఒక ఆటగాడి కోణంలో చూస్తే.. ప్రస్తుతం కుల్‌దీప్ ఆత్మవిశ్వాసం అత్యల్ప స్థాయిలో ఉంది. పాతాళంలోకి వెళ్లి వెతికినా దొరకనంత తక్కువగా ఉంది. 60వ ఓవర్ నుంచి 80వ ఓవర్ వరకు జడేజా బౌలింగ్ చేస్తాడు. ఎందుకంటే ఆ సమయంలో పరుగులు చేయడం బ్యాటర్లకు కష్టంగా ఉంటుంది. కానీ అదే సమయంలో స్పిన్నర్‌కు కూడా బౌలింగ్ చేయడం అంత సులభం కాదు. అయినప్పటికీ అదనపు స్పెల్ కూడా ఇవ్వకుండా ఉండటం దురదృష్టకరం. శ్రీలంక బ్యాటర్ దినుషాతో టెయిల్‌ఎండర్లు బ్యాటింగ్ చేస్తున్న సమయంలో కుల్‌దీప్ యాదవ్ తన గూగ్లీ, లెగ్‌బ్రేక్‌లతో బౌలింగ్ చేసి ఉంటే ఏదో ఒక ఎక్స్ ఫ్యాక్టర్ కనిపించేది. కుల్‌దీప్ అసలు ఏం తప్పు చేశాడు? అతడిని ఎందుకు ఎంపిక చేయడం లేదు? అతడి గురించి నాకు నిజంగా బాధగా ఉంది' అని అశ్విన్ పేర్కొన్నాడు.

### తదుపరి టెస్టులో ఆడిస్తారు.. కానీ!

'ఇప్పుడు టీమిండియా మేనేజ్‌మెంట్ తదుపరి టెస్టు సిరీస్‌లో కుల్‌దీప్‌ను ఆడిస్తుంది. కానీ చేసిన తప్పును మార్చుకోవడం కుదురదు. తొలి టెస్టుకు, రెండో టెస్టుకు సంబంధం లేదు. మీరు ఇప్పటికే తొలి టెస్టు గెలిచారు. కాబట్టి అతడిపై నమ్మకం ఉంచి రెండో మ్యాచ్‌కు కొనసాగించవచ్చు. కానీ అలా జరగలేదు' అని అశ్విన్ వివరించాడు.




# పోరాడారు కానీ..

## భారత జట్టు తీరుపై కోచ్ గంభీర్



శ్రీలంకతో టెస్టు సిరీస్‌ను 1–0తో కైవసం చేసుకున్న టీమిండియాను హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అభినందించాడు. రెండు టెస్టుల్లోనూ చివరి వరకు పోరాడిన భారత ఆటగాళ్ల మానసిక దృఢత్వాన్ని ప్రశంసించాడు. రెండో టెస్టులో శ్రీలంక బ్యాటర్లను ఔట్ చేయడంలో విఫలమవ్వడంతో మ్యాచ్ డ్రా అయిన సంగతి తెలిసిందే. ఇది ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌పై ప్రభావం చూపనుంది. ప్లేయర్ల తీరుపై విమర్శలు వ్యక్తమవుతోన్న నేపథ్యంలో ప్రధాన కోచ్ గంభీర్ వారిని అభినందించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. రెండో టెస్టు డ్రాగా ముగిసిన తర్వాత గంభీర్ 'ఎక్స్' వేదికగా స్పందించాడు. 'టెస్టు క్రికెట్‌కు క్యారెక్టర్, సహనం, మానసిక దృఢత్వం చాలా అవసరం. మా ఆటగాళ్లు చివరి వరకు పోరాడి అదే చూపించారు. సోనల్ దినుషాకు ప్రత్యేక అభినందనలు. అతడు అద్భుతంగా ఆడాడు' అని గంభీర్ పేర్కొన్నాడు. శ్రీలంకతో తొలి టెస్టులో భారత్ ఏకంగా 165 పరుగుల తేడాతో విజయం సాధించింది. రెండో టెస్టులోనూ అదే దూకుడు కొనసాగించింది. తొలి ఇన్నింగ్స్‌లో 503 పరుగుల భారీ స్కోర్ చేసి డిక్లేర్ చేసింది. శ్రీలంక 290 పరుగులకే ఆలౌట్ అవ్వడంతో ఫాలో ఆన్ ఆడించింది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో లంక బ్యాటర్లు అద్భుతంగా పోరాడారు. ముఖ్యంగా దినుషా 133 పరుగులతో అజేయంగా నిలిచి భారత్‌కు విజయాన్ని దూరం చేశాడు. భారత బ్యాటర్లు తమ పని సరిగ్గానే చేసినప్పటికీ ఫాలో ఆన్‌లో బౌలర్లు మాత్రం తీవ్రంగా విఫలమయ్యారు. ఫలితంగా రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక 429 పరుగులు చేయగలిగింది. దీంతో సిరీస్ డ్రాగా ముగిసింది.

చైతన్య రథం
సినిమా
శనివారం 29 ఆగస్టు 2026 X





# టాక్సిక్ మూవీపై అన్నామలై విమర్శల వర్షం

## మహిళలను కించపరిచారంటూ ఆవేదన

యశ్ హీరోగా వచ్చిన టాక్సిక్ మూవీ తొలి రోజున బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లు రాబట్టింది. అయితే, సినిమాలో మహిళలను కించపరిచేలా చూపించారంటూ తమిళనాడు నేత, 'వీ ద లీడర్స్' వ్యవస్థాపకుడు అన్నామలై విమర్శలు ఎక్కుపెట్టారు. సినిమాలో స్త్రీద్వేష ధోరణులు ఉన్నాయని విమర్శించారు. మహిళను ఒక వస్తువుగా చూపించారని మండిపడ్డారు. మహిళ సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ప్రయత్నాలకు ఇలాంటి మూవీలు సవాలుగా మారతాయని వ్యాఖ్యానించారు. మూవీకి సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిలిమ్ సర్టిఫికేషన్ అనుమతులు ఇవ్వడంపై కూడా అన్నామలై అభ్యంతరం వ్యక్తం చేశారు. 'నిబంధనలు మరింత కఠినతరం చేయాలి. మూవీలో ఏ సీన్స్‌ను అనుమతించాలనే విషయంలో సెన్సార్ బోర్డు కఠినంగా ఉండాలి. ప్రముఖ నటీనటులు ఉన్న సినిమాల విషయంలోనూ పక్కాగా వ్యవహరించాలి' అని అన్నారు. సినిమా సక్సెస్ దిశగా దూసుకుపోవడంపై కూడా అన్నామలై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలను కించపరిచే విధంగా ఉన్న చిత్రాలను చిన్నారులు చూస్తే తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు.'ఆ మూవీ మొదటి రోజునే రూ.104 కోట్ల కలెక్షన్లు సాధించింది. మహిళల్ని ఇలా చూపించే సినిమాలను చిన్నారులు తరచూ చూస్తే రేపు మన సమాజంలో మహిళల పరిస్థితి ఏమవుతుంది?' అని ప్రశ్నించారు. మహిళల సమస్యల కోసం పరిష్కారం జరుగుతున్న ప్రయత్నాలు ఇలాంటి సినిమాలతో వృథాగా మారే ప్రమాదం ఉందని కూడా హెచ్చరించారు. మరోవైపు, మూవీ హీరో యశ్ మాత్రం టాక్సిక్‌ను సమర్థించుకునే ప్రయత్నం చేశారు. 'ఏ పరిస్థితిలోనైనా ప్రతి మహిళ దీటుగా ఎదుర్కోగలదని మూవీ డైరెక్టర్ నిరూపిస్తారు' అంటూ టాక్సిక్ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌కు మద్దతుగా నిలిచారు.

# మరో మోస్ట్ వెంచర్‌కు మాస్ మహారాజ సిద్ధం

ప్రస్తుతం 'ఇరుముడి' సినిమాతో బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేస్తూ బ్లాక్‌బస్టర్ జోరుమీదున్నాడు మాస్ మహారాజ రవితేజ. ఈ చారిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా దర్శకుడు వివేక్ ఆత్రేయ, నిర్మాతలు లక్ష్మణ్, శ్రీను రవితేజను కలిసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సక్సెస్ జోష్ లోనే టాలీవుడ్‌లో మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్‌గా పేరు తెచ్చుకున్న రవితేజ, వివేక్ ఆత్రేయ కలయికలో ఓ కొత్త సినిమా తెరకెక్కనున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. 'బ్రిడ్జ్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై రానున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనుంది. హసిత్ గోలి దర్శకత్వంలో రవితేజ చేయనున్న ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే ఈ కొత్త సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా వెల్లడి కానుండగా, ఇప్పుడు టాలీవుడ్ సర్కిల్స్‌లో ఈ కాంబినేషన్ భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త విజువల్ ట్రీట్ ఇచ్చేందుకు ఈ పవర్‌ఫుల్ కాంబో సిద్ధమవుతోంది.




# బాక్సాఫీసు వద్ద ఇరుముడి జాతర

మాస్ మహారాజా రవితేజ నటించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద అదిరిపోయే రెస్పాన్స్‌తో దూసుకుపోతోంది. థియేటర్లలో విడుదలైన ఈ సినిమా కలెక్షన్లతో పాటు టికెట్ బుకింగ్స్‌లోనూ భారీ మైలురాయిని అందుకుంది. ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్‌లు బుక్‌మైషో, జొమాటో డిస్ట్రిక్ట్ యాప్‌లలో కలిపి ఇప్పటివరకు 5.5 మిలియన్లకు పైగా (55 లక్షలకు పైగా) టికెట్లు అమ్ముడైనట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. "రవన్న బాక్సాఫీస్ ర్యాంపేజ్" కొనసాగుతోందంటూ మేకర్స్ విడుదల చేసిన స్పెషల్ పోస్టర్ సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించగా.. గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ సమర్పణలో టీ-సిరీస్ ఫిల్మ్స్ అసోసియేట్ అయింది. జీ.వీ. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. మాస్, ఎమోషనల్ అంశాలతో రూపొందిన 'ఇరుముడి' ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా రన్ అవుతోంది.



## డల్లాస్ కాన్సర్ట్‌లో 'యెష నాగుల' గ్రాండ్ లాంచ్!

టాలీవుడ్ మోస్ట్ క్రేజీ కాంబినేషన్స్‌లో ఒకటైన నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కలయికలో వస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్'. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. చిత్రంలోని రెండో సింగిల్ 'యెష నాగుల' సాంగ్‌ను ఆగస్టు 28న అమెరికాలోని డల్లాస్‌లో జరిగే అనిరుధ్ కాన్సర్ట్ వేదికగా గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్నారు. ఆ తర్వాత ఆగస్టు 29న ఈ పాటను అధికారిక డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో విడుదల చేయనున్నారు. శ్రీ సుధాకర్ చెరుకూరి ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తుండగా, సినిమాను సెప్టెంబర్ 24, 2026న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అనిరుధ్ మ్యూజికల్ మ్యాజిక్‌తో రానున్న ఈ 'యెష నాగుల' సాంగ్ కోసం నాని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.





# రాఖీలతో కనిపించిన కండల వీరుడు సల్మాన్

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ రక్షాబంధన్ వేడుకల్లో సందడి చేశాడు. సోదరీమణులతో కలిసి పండుగను ఘనంగా జరుపుకున్నాడు. ఈ సందర్భంగా తన చేతికి కట్టిన రంగురంగుల రాఖీలను అభిమానులకు చూపిస్తూ మురిసిపోయాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముంబైలో ఉన్న సల్మాన్ సోదరి అల్విరా ఖాన్ అగ్నిహోత్రి నివాసంలో రక్షాబంధన్ వేడుకలు జరిగాయి. సల్మాన్‌తో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకలు ముగించుకుని బయటకు వచ్చిన సల్మాన్‌ను ఫొటోగ్రాఫర్లు పలకరించారు. కౌబాయ్ తరహా టోపీ, నుదుటిపై తిలకంతో సల్మాన్ క్యాజువల్ లుక్‌లో కనిపించాడు. ఈ క్రమంలో ఫొటోగ్రాఫర్లు రాఖీలు చూపించాలని కోరగా.. సల్మాన్ తన చేతిని పైకెత్తి రంగురంగుల రాఖీలను చూపించాడు. మరో వీడియోలో సీనియర్ నటి హెలెన్ అల్విరా ఇంటికి రాగానే సల్మాన్ ఆమెను ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నాడు. ఈ వేడుకల్లో సోహెల్ ఖాన్ కుమారుడు నిర్వాన్ ఖాన్ కూడా కనిపించాడు. ఖాన్ కుటుంబం ప్రతి ఏడాది అల్విరా ఇంట్లో రక్షాబంధన్ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.